ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 05, మే 2026 16 పేజీలు





2వ పేజీలో...

## కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

**జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా రైతన్నకు కన్నీళ్లే**

**సెప్టెంబర్ 10న మోదీ సభకు చీమల దండులా కదిలిరావాలి**

**మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**

ఖమ్మం, మే 4, ప్రభాతవార్త: జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం,

# రూ.2 కోట్లు.. బూడిదపాలు

## పాతర్లపాడులో తీవ్ర నష్టం







**11వేల మొక్కజొన్న టిక్కీలు కాలిపోయిన దుస్థితి**

**మంటల్లో 80 గొర్రెలు మృతి**

**కాటాలు వేసినవి లక్ష నలభై వేల టిక్కీలు**

**ఈ ఘటన లో 80శాతం మంది కౌలు రైతులే**

**చింతకాని, ప్రభాతవార్త మే 4**

**ఓ గుర్తు తెలియని వ్యక్తి నిప్పంటించిన పాపానికి ఏకంగా రెండు కోట్ల రూపాయలు విలువ చేసే పంట బూడిద పాలైన ఘటన పాతర్లపాడు లో చోటు చేసుకుంది మండలంలోని పాతర్లపాడు గ్రామంలో ఆదివారం రాత్రికాల సమయంలో చోటు చేసుకున్న అగ్ని ఆహుతికి పంటచేలుతో పాటు గొర్రెలు, కాటాలు వేసిన మొక్కజొన్న టిక్కీలు సైతం బూడిద పాలై కాలిపోయిన పరిస్థితి ప్రతి ఒక్కరి గుండె కలిచివేసింది**

మండలంలోని ఈ రబీ సీజన్లో 36 వేల పైచిలుకు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తే దీనిలో నాగులవంచ సొసైటీ పరిధిలో ఏకంగా 12 వేలకు పైగా మొక్కజొన్న పంట సాగు చేయడం జరిగింది ఈ మొక్కజొన్న పంట దాదాపుగా పాతర్ల పాడు గ్రామంలో వందల ఎకరాలలో సాగు చేశారు సుమారు లక్ష నలభై వేలు టిక్కీలు కాటాలు వేస్తే అందులో ఏకంగా 11 వేల టిక్కీలు

2వ పేజీలో...



2వ పేజీలో..

# రైతు సమస్యలపై.. రగడ

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన**

**మద్దతునిచ్చిన మార్క్సిస్టులు,రైతులు**

**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నినదించిన నాయకులు**

**కార్యాలయాలు మీకు....వడ్ల కల్లాలు మాకా...**

**వ్యవసాయ అధికారి ని చుట్టుముట్టిన రైతులు**

**భానుడి భగ భగల మధ్య గంటకు పైగా కొనసాగిన రాస్తారోకో.**

**కిలోమీటర్ల మేరా బారులు తీరిన వాహనాలు.**

**ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న 7 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు**

**అశ్వాపురం, ప్రభాతవార్త మే 04**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు విషయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తత ల మధ్య సాగింది.ఈ ఆందోళనకు అధిక సంఖ్యలో రైతులు, సిపిఎం పార్టీ నాయకులు మద్దతునిచ్చి ఆందోళన కార్యక్రమం లో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిరక్ష ్య వైఖరికి నిరసనగా భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారిపై ధాన్యం బస్తాలతో భీష్మించుకు కూర్చున్నారు.భానుడి భగ భగ మధ్య



16వ పేజీలో...

# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**రైతులకు నష్టం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి**

**ఉత్తంకుమార్‌రెడ్డి**

**ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి: పొంగులేటి**

**ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు**

**కొత్తగూడెం, మే 4 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి పలువురు మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి, ఐటీ,పరిశ్రమలు !! వాణిజ్యంశాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి

# రెండు కోట్లు.. బూడిద పాలు

## మొదటి పేజీ తరువాయి..

అగ్ని ఆహుతిలో కాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్నలు గుండెలు కుదేళ్లయ్యాయి కళ్ళ ముందే పండించిన పంట మంటల్లో కాలిపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతన్నలు కడుపు తడకపోయిన పరిస్థితి నెలకొంది అంతే కాకుండా ఇదే గ్రామానికి చెందిన ఓమినబోయిన వీరబాబు కు చెందిన రెండు వందల గొర్రెలను మేతకు వెళ్లి ఇంటికి వస్తున్న క్రమంలో చిక్కుకొని అక్కడక్కడ 30 గొర్రెలు మృత్యువాత పడటం మరికొన్ని గొర్రెలు అస్వస్థతకు గురై కాలిపోయి కళ్ళు పోయి చివరకు సోమవారం మధ్యాహ్న సమయంలో విగత జీవులుగా పడిపోయి ఉన్నాయి గ్రామంలో కాటాలు వేసి 22 రోజులు గడిచిన గాని ఇంతవరకు అధికారులు లారీలు ద్వారా ఎగుమతి చేయకపోవడంతో ఈ అపారమైన నష్టం వాటిలిందని రైతులు, రైతు సంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో మండపడుతున్నారు మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యము వహిస్తున్న మదిర నియోజకవర్గంలో రైతుల గోషా ఇంతగా ఉంటే కనీసం పట్టించుకోకుండా పబ్బం గడుపుకుంటున్నాడని వామపక్ష పార్టీలు, రైతు సంఘ నాయకులు ధ్వజమెత్తుతున్నాయి అంతేకాకుండా రాష్ట్రంలో చేతగాని దద్దమ్మ ప్రభుత్వం నడుస్తుందని జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లింగల కమల్ రాజ్ ఆధ్వర్యంలో ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు ఈ ప్రమాద ఘటనలో గ్రామంలో దాదాపుగా 80 శాతం మంది కౌలు రైతులే ఉండటంతో ఒకవైపు కౌలు కట్టేది ఎలా బ్రతుకు జీవనాన్ని గడిపేది ఎలా అంటూ రైతన్నలు రోదిస్తున్నారు.

# రైతుల సమస్యలపై రగడ

## మొదటి పేజీ తరువాయి..

ఎర్రటి ఎండలో గంటకు పైగా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, తెలంగాణా రైతు సంఘం నాయకులు బద్దం శంబిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు స్పష్టమైన వైఖరి ప్రకటించేదాకా ఇక్కడి నుండి లేచేది లేదని తేల్చి చెప్పారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి నెల రోజులు పూర్తి కావస్తున్నా ధాన్యం కొనుగోలు చెయ్యట్లేదని, రకరకాల నియమ నిబంధనలతో రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. వరి కోతలు కూడా చివరి దశకు చేరుకున్నాయని పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారని, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం నిర్ణీత తేమ శాతం వచ్చినా కానీ కొనుగోలు చేయ ఉండటంతో రైతులు ధాన్యాన్ని రాశులుగా పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశం లేకపోవడం తో కొనుగోలు జరగడంలేదని అన్నారు. ఎఫ్ ఎ క్యూ నిబంధనల పేరిట రైతుల ధాన్యం కొను గోలు చేయకుండా తీవ్ర జాప్యం చేస్తూ రైతులను కష్టనష్టాలకు గురిచేస్తు న్నారన్నారు. మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్పుడు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం కనీసం ధాన్యం కొనడం కూడా చేతకాకుండా చేతులెత్తేసిందని, ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి రైతులకు అన్ని కష్టాలేనని, రైతుబంధు ఎగ్గొట్టుకుంటూ సరిగా ఇవ్వకుంటూ, కనీసం యూరియా బస్తాలు కూడా సకాలంలో అందించలేదని, ఆరుగాలం కష్టపడి కష్టనష్టాలు వచ్చి పండిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే ఇక్కడ కొనుగోలు చేయకుండా రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఈ రాస్తారోకో విరమించేది లేదన్నారు. మొండికుంట లో బిఆర్ఎస్ సీపీఎం శ్రేణులు రాస్తారోకో నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించినా రైతుల నిర్ణయంలో ఎటువంటి మార్పు లేకుండా రాస్తారోకో నిర్వహించారు. సీఐ చొరవతో అశ్వాపురం వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ రైతుల వద్దకు చేరుకొనగానే రైతుల్లో ఆగ్రహం రెట్టింపై కొద్దిసేపు ఉద్రిక్తత కు దారితీసింది. రైతులు వ్యవసాయ శాఖ అధికారిని చుట్టుముట్టి దాదాపు నెల రోజులు కావస్తున్న ఎక్కడికి వెళ్లారని కనీసం ధాన్యం కొనుగోళ్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చారా, రైతులు ఎర్రటి ఎండలో వడగాలుల ను తట్టుకొని కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తుంటే మీరు మాత్రం కార్యాలయాలు దాటి బయటకు రావట్లేదని, ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి అని నిలదీశారు. ఒక్కసారిగా చుట్టుముట్టిన రైతులను సిఐ సముదాయి ంచటంతో, ఏవో చటర్జీ మాట్లాడుతూ రేపటి నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేసి తరలిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు శ్యామల యాదగిరిరెడ్డి, పినికేసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా మేము వ్యవసాయం చేస్తున్నామని, ఇంతవరకు ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఇలాంటి పరిస్థితి ఏనాడు ఎదుర్కోలేదని, రేపటి నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలు పెట్టాలని లేనిచో ఈరోజు జరిగిన ఆందోళన ఆరంభం మాత్రమే అని, ఇంతకుమించిన ఆందోళనలు నిర్వహించి వ్యవస్థలన్నీ స్తంభింప చేస్తామని హెచ్చరించారు. దాదాపు గంటన్నర సేపు జరిగిన ఈ కార్యక్రమం చివరికి వ్యవసాయ శాఖ అధికారి ఇచ్చిన హామీతో రైతులు ఆందోళన ను విరమించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూది రెడ్డి గోపిరెడ్డి, మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, వెన్నా అశోక్ కుమార్, పాటి మన్మధ రెడ్డి, తూము కళాధర్, సిపిఎం నాయకులు పగడాల అశోక్ రెడ్డి, బొమ్మ రాతి రామయ్య, సర్గం రాఘవులు, సర్పంచులు మర్రి సంధ్య, మండ్రు రామకృష్ణ, ముర్రం సమ్మ య్య, కొండ్రు సోమయ్య, లకావత్ రామారావు, కోర్సా అలివేలు, కల్లేటి నాగమణి, ఉపసర్పంచ్‌లు చలమల్ల శివారెడ్డి, గాడిద మహేష్, బొల్లినేని గణేష్, పసుల లింగయ్య, దారపు శ్రీను, రామాచారి, సతీష్, పాటి చంద్రకళ, యానాల లావణ్య, అంబటికర్ర శ్రీను, తాటిపాముల రమేష్, కడారి వేణు, మందా హుస్సేన్ రామకృష్ణ, వీరారెడ్డి అధిక సంఖ్యలో రైతులు, బిఆర్ఎస్, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# కాకతీయ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

## మొదటి పేజీ తరువాయి..

స్థానిక మంత్రులు ఘోరంగా విఫలమ య్యారని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో సోమవారం రెస్ట్ ఇన్ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రైతుల కన్నీళ్లు తుడిచే నాథుడే లేడన్నారు. మరోవైపు దేశ రాజకీయాల్లో బీజేపీ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోందని అన్నారు. దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో విస్తరించిన ఎన్డీఏ హవా.. త్వరలోనే తెలంగాణలోనూ కనిపిస్తుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు వ్యవహరిస్తున్న తీరును ఎంపీ తీవ్రంగా తప్పుబట్టారు. మోదీ ప్రభుత్వం చారిత్రాత్మకంగా తీసుకువచ్చిన రాజ్యాంగంలోని 131వ సవరణ (మహిళా రిజర్వేషన్ బిల్లు), డీలిమిటేషన్ బిల్లులను ప్రతిపక్షాలు కావాలనే అడ్డుకునే కుట్ర చేశాయన్నారు. నిన్న మొన్న కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, తాను స్వయంగా పర్యటించి



వాస్తవ పరిస్థితులు తెలుసుకున్నానని ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర క్యాబినెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు ఒరిగిందేమీ లేదని ఎంపీ విమర్శించారు. ఒకరు పైసల మంత్రి (ఆర్థిక), ఒకరు వ్యవసాయ మంత్రి, ఇంకొకరు భూముల మంత్రి (రెవెన్యూ) ఉన్నప్పటికీ.. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి వచ్చి రైతులను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఈ రైతుల ఉసురు తగిలితే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని హెచ్చరించారు. రాబోయే 48 గంటల్లోగా తడిసిన వరి, మొక్కజొన్న ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ ప్రగతికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో తెలంగాణలో ఎగరబోయేది కాషాయ జెండానే అని రఘునందన్‌రావు స్పష్టం చేశారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ జరగనుందని, ఈ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు చీమల దండులా స్వచ్ఛందంగా కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నీ ఉదయ ప్రతాప్, వాకధాని పుల్లారావు యాదవ్, రుద్ర ప్రదీప్,, నాయుడు రాఘవరావు, నాయకులు చిలుకూరు రమేష్, ఇవి రమేష్, వక్కలంక సుబ్రహ్మణ్యం, పమ్మీ అనిత, విజయ రాజు, మందడం సుబ్బారావు, మారుతి బాబురావు, బొబ్బ భాగ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎన్యూమరేషన్‌పై ప్రాక్టికల్ శిక్షణ

## పూడూరులో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండవ బ్యాచ్ శిక్షణ

## యాప్ వినియోగంపై ఎన్యూమరేటర్లకు సమగ్ర మార్గదర్శనం..

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

సెన్సస్ 2027 కార్యక్రమంలో భాగంగా బ్యాచ్-2 శిక్షణలో రెండవ రోజు కార్యక్రమం జెడ్పీహెచ్ఎస్ పూడూరులో నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రాక్టికల్ మరియు డెమో ఆధారిత తర్ఫీదు అందించారు. శిక్షణలో భాగంగా మొబైల్ యాప్ వినియోగం, గృహాల వివరాల నమోదు ప్రక్రియ, రియల్ టైమ్ డేటా ఎంట్రీ విధానం, అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించే పద్ధతులపై విపులంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న అధికారులు యాప్ వినియోగంపై తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఛార్జ్ అధికారి మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ఖచ్చితమైన మరియు నాణ్యమైన డేటా సేకరణతో సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# నగలు దోపిడి ఘటన చాలా బాధాకరం

## దావ వసంత సురేష్

## సంఘటన కు బాద్యత వహిస్తూ కేంద్ర రాష్ట హోమ్ శాఖ మంత్రులు రాజీనామా చేయాలి

**రాయికల్ ప్రభాతవార్త :**

వ్యాపారస్తులు రాష్టానికి పెద్ద మొత్తంలో టాక్స్ లు కడుతున్న వారికి కనీస రక్షణ లేకుండా పోయింది అని అన్నారు. రాష్టంలో హోమ్ శాఖ రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకొని కూడా శాంతి భద్రతలు కరువు అయిందని, ఇలాంటి ఘటనల వల్ల రాష్టంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వెత్తలు ఎవరు ముందుకు వస్తారు అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ కు చెందిన కేంద్ర హోమ్ సహాయక మంత్రి ఇల్లాక లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు దుండగులను పట్టుకోకపోడం వారి అసమర్ధ తెలుస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రజలు భయం లేకుండా స్వేచ్ఛగా ఉండేవారు కానీ ఇప్పుడు రౌడీలు, దొంగలు స్వచ్ఛగా గన్ లతో స్వేచ్ఛగా భయం లేకుండా అంటే మాస్క్ లు కూడా ధరించలేని స్వేచ్ఛను రౌడీలకు కల్పించింది ఈ ప్రభుత్వం, నాడు నయీమ్ వంటి రౌడీ షిట్టర్ లను అంతం చేశారని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని శాంతి భద్రతలు మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# టెక్నాలజీ మార్పులతో రూపురేఖలు మారుతున్నాయ్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 4 ప్రభాతవార్త :**

టెక్నాలజీలో జరుగుతున్న వేగవంతమైన మార్పుల కారణంగా లైబ్రరీసేవల రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయి" అని ప్రొ. దేవిక మడల్లి పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని ఇన్‌ప్లిబినెట్ సెంటర్ సంచాలకురాలైన ఆమె సోమవారం విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహించిన 5రోజుల ఇన్‌ప్లిబినెట్ రీజినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ లైబ్రరీ ఆటోమేషన్" ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వైస్ ఛాన్సలర్ ప్రొ. కె. ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూఇన్‌ప్లిబినెట్ సేవలపై అవగాహన కల్పించడం, అలాగే సోల్ 3.0 సాఫ్ట్‌వేర్‌పై నిపుణులు, శాస్త్రవేత్తలు శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. " వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ " కార్యక్రమం కింద సుమారు 6500సంస్థలు నమోదు చేసుకున్నాయని, 13వేలకుపైగా జర్నల్స్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేయూలో ఈ రీజినల్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. సభాధ్యక్షులు వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ గ్రంథాలయాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. తరగతి గది, ప్రయోగశాల, గ్రంథాలయం విశ్వవిద్యాలయానికి మూడు మూల స్తంభాలని, గ్రంథాలయాలు జ్ఞానాభివృద్ధి కేంద్రాలని పేర్కొన్నారు. రూసానిధుల కింద రూ. 2కోట్లు, ప్రాజెక్ట్‌కింద రూ. 49లక్షలు, సాధారణ బడ్జెట్‌లో రూ. 1కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) నేపథ్యంలో లైబ్రరీలు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బెంగళూరుకు చెందిన విశ్రాంత ఆచార్యులు ప్రొ. ఎ. ఆర్‌డి. ప్రసాద్ మాట్లాడుతూ ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కలిగి ఉండాలని, లైబ్రరీసైన్ కు మల్టీడిసిప్లినరీ దృక్పథం అవసరమన్నారు. ఎన్. ఐ. టి. లైబ్రేరియన్ ప్రొ. వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీవ్యవహారం డిజిటలైజేషన్ వైపు సాగుతోందని, గ్రంథపాలకులు సోల్‌వంటి సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన కలిగి ఉండాలని, డిజిటల్ అంతరాన్ని తగ్గించడం అవసరమన్నారు. డీన్ ప్రొ. బి. సురేష్‌లాల్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానకేంద్రాలుగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

## రైతులు ఎవ్వరూ నిరాశ చెందవద్దు..

### కూసుమంచి తహసీల్దార్ డి సైదులు

కూసుమంచి, మే 4 (ప్రభాతవార్త) : గత రాత్రి కురిసిన అకాల వర్షాల దృష్ట్యా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూసుమంచి తహసీల్దార్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామదుగు వాణి సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ట్రాక్టర్ల ద్వారా కాటా వేసిన మొక్కజొన్నను చేగొమ్మ గోడౌన్ కు తరలించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలియజేశారు. కావున రైతులు ఎవరు అధైర్య పడొద్దని సూచించారు. ట్రాక్టర్ల ద్వారా రవాణాను అనుమతించినందున త్వరితగతిన కొనుగోలు జరుగుతుందని ట్రాక్టర్లు అందుబాటులో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం చేగొమ్మ లోని గోదాము నందు దిగుమతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీబాబా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, రైతులు పాల్గొన్నారు.

## పంట వేసే ముందు మట్టి పరీక్ష తప్పనిసరి:

### వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి

తిరుమలయపాలెం, మే 04(ప్రభాత వార్త) ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని రైతు వేదికల్లో సోమవారం నుండి "రైతు వారోత్సవం" కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగనుంది. తిరుమలయపాలెం రైతు



వేదికలో జరిగిన మొదటి రోజు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగిరెడ్డి సీతారాం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పంట వేసే ముందు మట్టి పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి అని, దీనివల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రతి రైతు తమ పొలంలో మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని, పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను సరైన మోతాదులో వాడుకోవాలని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా భూమిలోని స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బన శాతం, పీహెచ్ విలువ, ఈసీ వంటి అంశాలు తెలుస్తాయని వివరించారు. దీనివల్ల ఏ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో నిర్ణయించుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి రైతులకు మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ సుజాత, పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బోనాల సమర్పణతో ముగిసిన విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు

కారేపల్లి, మే 4 (ప్రభాతవార్త, గత మూడు రోజులుగా మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామంలో నిర్వహిస్తున్న అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట ఉత్సవాలు సోమవారం గ్రామదేవతలకు బోనాలు సమర్పించడంతో ముగిసాయి. గత రెండు రోజులుగా గణపతి హోమం విగ్రహాల ఊరేగింపు హోమ కార్యక్రమం పంచలోహ విగ్రహాల తోపాటు ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి భారీ సంఖ్యలో మహిళలు గ్రామస్తులు నియమనిష్టలతో పాటు ఎంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే ముగింపు రోజున గ్రామదేవతలకు బోనాలను ఊరేగింపులతో ముత్యాలమ్మ ఇతర దేవతలకు సమర్పించారు. కాగా ఈ ఉత్సవాలకు ప్రధానంగా మంగళం కంపెనీ ఎండి గుగులోతు రాజేందర్ సుమారు 10 లక్షల రూపాయలు బెల్ కంపెనీ ఎండి రవి లక్ష రూపాయలకు పైగా ఆర్థిక సహాయంతో పంచలోహ విగ్రహాల వితరణ మాజీ ఎంపీపీ బానోతు దేవుల సర్పంచ్ బానోతు బూలీల గ్రామ యువకుల ఆర్థిక సహాయంతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహిళలు దాతలు రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం ను సందర్శించిన బిషప్

### ఫాదర్ వినయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం

### క్రైస్తవ సోదరులు శాంతి సమాధానంతో జీవించాలి

### బిషప్ సగిలి ప్రకాష్ పిలుపు

### బిషప్ ను ఘనంగా సన్మానించిన క్రైస్తవ సోదరులు

కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం ను ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ సందర్శించారు.దేవుని పరిచర్యలో భాగంగా దేవాలయాన్ని సందర్శించారు. ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవ సోదరులకు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు.శాంతి, సమాధానం, ప్రేమ అనురాగాలతో ఆదర్శవంతమైన జీవనాన్ని సాగించాలని కోరారు.సత్ప్రవర్తనతో మెలగాలని అన్నారు.తొలుత కొత్త లింగాల విచారణ గురువులు రెవ.రెండ్. వినయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో బిషప్ కు క్రైస్తవ సోదరులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.ఘనంగా సన్మానించారు.విశ్వాసులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన అందరినీ ఎంతగానో అలరించి ది.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అయ్యన్న,సులోచన, క్రైస్తవ సోదరులు,విశ్వా సులు పాల్గొన్నారు.





## జర్పల కీమ్యా భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ఫతే మహమ్మద్, మహేంద్ర కుమార్

కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త: కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జర్పల కీమ్యా నాయక్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఆయన భౌతికకాయంపై మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఫతే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.కీమ్యా నాయక మృతి తీరని లోటు అని అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,ఇంటి యజమానిని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని విచారం ను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కొర్ర గోపి,సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను, వింజం నాగభూషణం, కృష్ణమూర్తి,అజ్మీర పాప్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు సూదనపు కోటయ్య,మాజీ సర్పంచ్ జరపల రామారావు, జర్పల భాస్కర్, జర్పల రమేష్, కృష్ణ, నరేష్, ఉప సర్పంచ్ అజ్మీర బస్సీలాల్, జర్నలిస్టులు, గ్రామస్తులు, రైతులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పా ల్గొన్నారు.






## మండల తెలుగు యువత అధ్యక్షుడు మృతి..

టేకులపల్లి మే 4 (ప్రభాత వార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగు యువత మండలాధ్యక్షుడు మృతి చెందాడు..స్థానికుల కథనం ప్రకారం.. టేకుపల్లి చెందిన రాయల రాజేష్ (29) స్థానికంగా హోల్సేల్ దుకాణం నిర్వహిస్తూ, తెలుగుదేశం అనుబంధ తెలుగు యువత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. మే 1న బైక్ లో పెట్రోల్ కొట్టించుకునేందుకు రాజేశ్, అతని షాప్ లో పనిచేసే శ్యామ్ తో కలిసి బంకు కు వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా అకస్మాత్తుగా రోడ్డుపైకి గేదె రావడంతో గేదెను ఢీ కొని ఇరువురు బైక్ బైక్ మీద నుంచి కింద పడ్డారు. ఈ ఘటనలో రాజేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. శ్యామ్ కు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన రాజేష్ , శ్యామ్ ను 108 లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ఖమ్మం తరలించారు. పరిస్థితి విషమించడంతో రాజేష్ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి రాయల నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్ఐ అలకుంట రాజేందర్ కేసు నమోదు చేశారు.



## గంజాయి కేసులో మహారాష్ట్రకు చెందిన నిందితుడి అరెస్ట్

### వివరాలు వెల్లడించిన సిఐ వెంకటేశ్వర్లు..

కొత్తగూడెం క్రైమ్, మే 4 (ప్రభాతవార్త: 2025 అక్టోబర్ నెలలో సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 498 కేజీల ఎండు గంజాయి కలిగిన లారీ కంటైనర్ పట్టుకొని ఇద్దరు నిందితులైన జగదీష్ దయారాం పాటిల్, లారీ డ్రైవర్ సంజు కుమార్ లను సుజాతనగర్



పోలీసు వారు పట్టుకుని రిమాండ్కు పంపించడం జరిగింది. ఇట్టి కేసులో పరారీలో ఉన్న గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలోని జైపూర్ చెందిన వ్యక్తి వద్ద నుండి కొని లారీ కంటైనర్ లో పెట్టి తరలించిన మూడవ ముద్దాయి అయిన మహారాష్ట్ర కు చెందిన అమిత్ రోహిదాస్ పాటిల్ అను వ్యక్తిని సోమవారం సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమాదేవి పట్టుకొని, కేసు దర్యాప్తు అధికారి చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు రిమాండ్ కు తరలించడం జరిగింది. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను కొనడం, అమ్మడం, కలిగి ఉండడం, తాగడం, ట్రాన్స్పోర్ట్ చేయడం చట్టరీత్యా నేరం. అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడునని చెప్పారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు చెప్పాలని, వెంటనే గంజాయి రవాణాను అడ్డుకుంటామని చెప్పారు.

## వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

దమ్మపేట, మే 4 (ప్రభాతవార్త:



మండలానికి చెందిన ఓ వ్యక్తి తప్పిపోగా కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండల పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన గరిక అనిల్ మార్చి 31న ఖమ్మం వెళ్ళి తిరిగి రాలేదు. కుటుంబీకులు అనేక చోట్ల వెతికినా అనిల్ జాడ కనిపించక పోవడంతో తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించండి

**- ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన దర్బార్ లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్డిసి ఆనంద్ కుమార్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ఏడిఎంహెచ్వో సైదులు తో కలిసి పిఓ గిరిజనుల నుంచి ధరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలోని మండలాలు, గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న పిఓ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, డిటిఆర్వోఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఎల్టిఆర్డిటి మణిధర్, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, మేనేజర్ ఆదినారాయణ, హౌసింగ్ ఏఈ హేమంత్ మరియు ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది హరిత, జోగారావు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రైతు వారోత్సవాలు



**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలంలోని రైతు వేదికల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్స వాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా నేల ఆరోగ్యంపై, సోయిల్ హెల్త్కార్డు ఆవశ్యకత, మట్టి నమూనాలు తీయడం, నానో ఎరువుల ఉపయోగంపై అవగాహన కల్పించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మట్టి నమూనాలను తీసిన రైతులకు సోయిల్హెల్త్కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా రైతులతో నేల ఆరోగ్యం కాపాడతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంఏవో, ఆత్మకమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు, చర్ల మేజర్ సర్పంచ్, సామ్రాజ్యం, ఏఈవో ఆఫ్రిది, ఆత్మ డైరెక్టర్లు మడకం పద్మ, పటేల్ వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ..ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆధ్వర్యంలో టిపిఎమ్ని బహిష్కరించిన కార్మికులు..

**పరిశ్రమలో రెండుసార్లు కూడా టీపీఎం ను బహిష్కరించింది**

**ఏప్రిల్ 30 న రిటైర్ అయిన కార్మికులకు కూడా 12 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించాలని డిమాండ్..**



**సారపాక, ప్రభాతవార్త:** ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ యూనిట్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో టిపిఎం, సురక్ష ను బహిష్కరణకు పిలుపునిచ్చారు ఒప్పందం ముగిసి 34రోజులు గడుస్తున్నా, యాజమాన్యం నుండి సరైన స్పందన లేకపోవడంతో కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో, మే 4 సోమవారం నుండి టిపిఎం సురక్షాన్ని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించారు ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు. యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల కష్టార్జితంతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం, వారి కనీస అవసరాలను గుర్తించకపోవడం శోచనీయం. మా డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. ఏప్రిల్ నెల లో కొత్త వేతనంతో కూడిన జీతాలు రేపు ఐదో తారీకు ఇవ్వవలసి ఉండగా ఇప్పటివరకు యాజమాన్యం అటు గుర్తింపు సంఘం ఎటువంటిది స్పష్టత ఇవ్వకపోవడంతో కార్మిక లోకం అయోమయంలో ఉందన్నారు కాబట్టి టీపీఎం ను బహిష్కరిస్తూ కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్నట్టు ప్రకటించారు అలాగే మరి నిన్న 30వ తారీకు రిటైర్ అయిన కార్మికులకు కూడా కొత్త రిటర్మెంట్ బెనిఫిట్ 12 లక్షలు కూడా ఇప్పించాలని వారి డిమాండ్ చేశారు పరిశ్రమ చరిత్రలో టి పి యం ను బహిష్కరించిన ఘనత ఒక్క ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలకే ఉందని కాబట్టి రెండోసారి కూడా ఈ 14వ వేతన ఒప్పందాన్ని నిరసిస్తూ టిపిఎం ను బహిష్కరిస్తున్నామని ప్రకటించారు కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిరక్ష్యంల్లి వహిస్తోందని విమర్శించారు. మ్యాన్ పవర్ తగ్గించి పని భారాన్ని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘానికి కూడా హెచ్చరిస్తున్నాం. వేతన ఒప్పందంపై ఎన్నో ఆశలతో ఉన్న కార్మికులను ఇంకా మోసగించకండని హితవు పలికారు. గతంలో అపోజిషన్గా ఉండి ప్యాకేజ్ సాధనకై గొంతెత్తి అరిసిన సందర్భాలను గుర్తు చేసుకోండి! అర్ధనగ్న ప్రదర్శనలతో ఒక్క మాన్ పవర్ కూడా తీయకూడదన్న కార్మికుల ఆవేదన అర్థం చేసుకోండి! నూతన కాలనీల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి! రిటైర్డ్, వైద్యం, విద్య, బదిలీ కార్మికుల పర్మనెంట్, శ్రీరామనవమికి పేయిడ్ హాలిడే, జాబ్ క్యాలెండర్, డిపార్ట్మెంట్ గ్రేడ్లకై వేచి ఉన్న, తపిస్తున్న కార్మికులను + దృష్టిలో పెట్టుకొని 22,000/ తగ్గకుండా వేతన ఒప్పందం పూర్తి చేయండి. అలాగే పరిశ్రమ 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి కార్మికునికి పది గ్రాముల గోల్డ్ కాయిన్ బహుమతిగా ఇప్పించండి. మీకు ప్రతికూల పరిస్థితులు ఉంటే రండి కార్మికుల్లో కలవండి కార్మికులను న్యాయం చేసే భాగంలో మాతో కలవండి మీకు పూర్తి సహాయసహకారాలుః అందిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆఫీస్ బేరర్స్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేల సంరక్షణతోనే మెరుగైన దిగుబడులు




బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

నేల సంరక్షణతోనే మెరుగైన దిగుబడును సాధించవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సోమవారం నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పౌరసరఫరాల శాఖ వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. సర్పంచ్ మంద నాగరాజు మాట్లాడుతూ, రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ నేల నాణ్యతను పరిరక్షి ంచుకోవాలని కోరారు. రసాయన ఎరువులను పరిమితంగా వినియోగిస్తూ, సేంద్రియ ఎరువులు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం "నేల ఆరోగ్య పరిరక్షణ పత్రం"ను ఆవిష్కరించి, రైతులతో నేల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. నేల నాణ్యతను కాపాడడం ద్వారా పంటల ఉత్పత్తి పెరుగుతుందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, రైతులు, ఏఈవో పవన్ తదితరులు పాల్గొన్నారు.




## రామయ్యకు జిరాక్స్ యంత్రం వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి హైదరాబాదు వాస్తవ్యులు, ఓయాసిస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్య రూ. 25వేల విలువైన కలర్ జిరాక్స్ మిషన్ను అందజేశారు. తన స్నేహితులైన పట్టణానికి చెందిన గొర్ల వెంకటేశ్వరరావు, కడాలి నాగరాజు ద్వారా దేవస్థానం ఈవో కే. దామోదర్ రావుకు ఈ యంత్రాన్ని సోమవారం సమర్పించారు. దేవస్థానంలో అవసరాల దృష్ట్యా ఈ యంత్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సూపర్డెంట్ సాయిబాబా, సానిటరీ ఇన్స్పెక్టర్ కొదుమూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ముఖ్యఅర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యులు.. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# రోడ్డెక్కిన రైతన్న

- మొక్కజొన్న దాన్యం కొనుగోలు చేపట్టాలని రాస్తారోకో
- మధిర ఎర్రుపాలెంలలో రాస్తారోకో
- పాతర్లపాడు ప్రమాద బాధిత రైతులను ఆదుకోవాలని సిపిఎం బిఆర్ఎస్ డిమాండ్
- ప్రతి గింజ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చిన జెసి, రాయల

**మధిర మే 4 ప్రభాతవార్త:**



రైతులు పండించిన దాన్యం మొక్కజొన్న పంటలను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మధిర ఎర్రుపాలెం మండలాల్లో రాస్తారోకాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి 20 రోజులు గడుస్తున్న కాటాలు వేసే పరిస్థితి లేదని, కాటా వేసిన సరుకులు గోడౌన్లకు తరలించే పరిస్థితి లేకుండా పోయిందని ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. జిల్లాలో పెద్ద ఎత్తున సాగుచేసిన మొక్కజొన్న పంట దిగుబడి కి అనుగుణంగా అధికార యంత్రం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన ఈ సమస్య తలెత్తిందని నాయకులు విమర్శించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలు ఐదు నుండి 7 కిలోలు తరుగు కింద తీసివేస్తున్నారని దీనివలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకువచ్చిన దాన్యం మొక్కజొన్న పంటలను తక్షణమే కొనుగోలు చేయాలని రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకో నిర్వహిస్తున్న రైతులను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్,తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు సర్ది చెప్పారు. పంటలకు కాటాలు వేయడంతో పాటు వేసిన సరుకును గోడౌన్ లోకి తరలించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. రైతాంగానికి ఎటువంటి నష్టం జరగకుండా పండించిన పంటను ప్రతి గింజ కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఖాతాలు వేసిన సరుకుని గోడౌన్లకు తరలించేందుకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఇదే క్రమంలో ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెంలో మొక్కజొన్న వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దెల ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ రైతులు పండించిన పంట కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన అవసరమైన కొనుగోలు చర్యలు చేపట్టడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. పాతర్లపాడు ప్రమాద బాధిత రైతులను ఆదుకోవాలిచింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనలో పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ నిరక్ష ్యం వలననే ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో రైతులు పండించిన పంట అగ్నికి ఆహుతైందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కొనుగోలు కేంద్రంలో ఉంచిన దాన్యం మొక్కజొన్న టిక్కీలు, సుమారు 15 ఎకరాలలో మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి అయిందని, సుమారు 80 మూగ జీవాలు మృత్యువాత పడ్డాయని వీరందరికీ సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా పాతర్లపాడు గ్రామానికి చేరుకున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, మాజీ అధ్యక్షుడు పువ్వాల దుర్గాప్రసాద్ అగ్ని కి ఆహుతైన పొలాలలోని పంటను పరిశీలించారు. అనంతరం రెవిన్యూ వ్యవసాయ శాఖ అధికారుల తో కలిసి రైతులతో మాట్లాడారు, నష్టపరిహారంపై ఎటువంటి ప్రకటన చేయకపోగా, రైతులు పండించిన పంటను ప్రతి గింజ కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కాటాలు వేసే ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు టాటా వేసిన సరుకును మిల్లర్లకు గోడౌన్లకు తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతులు ఆంధ్రలో చెందవద్దని పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోండి...

- హిందూ, ముస్లింల ప్రముఖుల సమావేశంలో సీఐ

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**



హిందూ ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండి ఈ నెలలో జరగనున్న బక్రీద్ పండుగ శాంతియుతంగా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి కోరారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం హిందూ ముస్లిం ప్రముఖులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సీఐ పై విధంగా వారికి సూచించారు. హిందువులు పండుగలకు ముస్లింలు సహకరించినట్టుగా, ముస్లింల పండగలకు హిందువులు సహకరించి సోదర భావంతో కలిసిమెలిసి సామరస్య వాతావరణం లో జరుపుకోవాలని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి వారిని కోరారు. పశువులను వదశాలలకు తరలించే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇతర ప్రాంతాల నుంచి సత్తుపల్లి మీదగా వేరే ప్రాంతాలకు పశువులను అనుమతులు లేకుండా వాహనాల్లో తరలించే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలే తప్ప ఎవరు కూడా వారిని అటకాయించి లా అండ్ ఆర్డర్ కి ఇబ్బంది లేకుండా చేయాలని సిఐ సూచించారు. పోలీస్ నంబర్ 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ వీర ప్రసాద్, కొమ్మేపల్లి మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ, మార్కెట్ మసీద్, కాజా మియా, పాత జమా మసీద్, యూసఫ్, జవహర్ నగర్ మసీద్ ముక్తి షాబ్, వెంగళరావు నగర్,ఎన్టీఆర్ నగర్, తదితర మసీదులు బాధ్యులు, బిజెపి నాయకులు బానోతు విజయ్, పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట సుబ్రహ్మణ్యం, నాగస్వామి, ప్రముఖ దంత వైద్యులు నూతలకంటి పెద్దిరాజు, మోనిక, తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ ఘనవిజయం...

- సత్తుపల్లిలో సంబరాలు జరుపుకున్న బిజెపి...

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**



దేశంలో ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సోమవారం ప్రకటించిన ఫలితాల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బీజేపీ భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో సోమవారం బిజెపి నేతలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ బీజేపీ విజయ ప్రస్థానం దేశవ్యాప్తంగాకొనసాగుతుందని పేర్కొన్నారు.2027లో హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని, అలాగే 2028లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా బీజేపీ భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో దేశ రాజకీయాలలో బీజేపీ విజయాన్ని ఆపడం ఎవరి తరం కాదని, ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన మిశ్రా,మాజీమండలాధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నూతలకంటి పెద్దిరాజు, చీకటి వసంతరావు, పొన్నగంటి జోగారావు, మండల కార్యదర్శి కార్తిక్ యాదవ్, శేషగిరిరావు, వంశీ, సందీప్, అశోక్, ఆచంట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం పంచాయతీలో సమస్యల పరిష్కారానికి కృషి

- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 4:**



మండల పరిధిలోని పడమట నరసాపురం గ్రామ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంతోపాటు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన గ్రామ పంచాయతీలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నర్సాపురం గ్రామ కూడలి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోపాలకుంట చెరువు వరకు కాలినడకన వెళ్లి అక్కడ ఉన్న వైకుంఠధామాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో గోపాలకుంట చెరువు నీటితో వైకుంఠధామం మొత్తం నిండిపోతుందని, సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. అంతేగాక వైకుంఠధామం వరకు రోడ్డు నిర్మాణం జరపాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ ఇంజనీర్లకు సమస్య పరిష్కార పరిష్కారాన్ని కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం దండుమిట్ట తండా గ్రామంలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి హారిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, నాయకులు అల్లాడి నరసింహారావు, లేళ్ల అప్పిరెడ్డి, వేల్పుల నరసింహారావు, దుద్దుకూరు మధుసూదన్ రావు, గోపు రామకృష్ణ, గోపాలరెడ్డి, హరీష్, రాంకోటి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేరుకే కొనుగోలు కేంద్రం

మక్కలు కొనుగోలు చేసేదెన్నడు

రైతు మక్కలకు దిక్కెవరు

కొనుగోలు కేంద్రంలో ఐదు వేల క్వింటాలు

మక్కలు నిల్వ తక్షణమే కొనుగోలు చేయాలి: ఏఐకేఎంఎస్

**ఆళ్లపల్లి 04 మే ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 15 రోజులు కావస్తున్నా కొనుగోలు కేంద్రంలో 5000 కింటాలు మక్కలు నిల్వ ఉన్న పేరుకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారే తప్ప రైతులు మక్కలుకొనుగోలు చేసేదన్నడని రైతులను రైతు పండించిన మక్కలను పట్టించుకునే నాధుడడే కరువయ్యారని జిల్లా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు చంద్రారెడ్డి(సాగరన్న) అన్నారు. ఈ సందర్బంగా సోమవారం మండల కేంద్రంలో రైతులకు కొనుగోలు కేంద్రంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్ జిల్లా నాయకులు కొమరం సత్యనారాయణ మెస్సు గోపాల్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ రైతన్నలకు దిక్కెవరు పట్టించుకునే నాథుడు ఎవరు? ఆరు కాలం కష్టపడి రైతన్నలు మక్కలను కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి 15 రోజులు కావస్తున్న ఇంతవరకు అధికారులు కొనుగోలు కేంద్రంపై పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కారణమేమిటనని కొనుగోలు కేంద్రంలో సుమారు 5000 క్వింటాలు ఏర్పాటు చేసి ఉన్నాయని కొనుగోలు చేయకపోవడానికి కారణం ఏమిటని అకాల వర్షాలు వస్తే రైతులను ఆదుకునేది ఎవరని పట్టించుకునే వారు ఎవరని ఆరు కాలం కష్టపడి చివరి దశకు మక్కలను అమ్మడానికి అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడదని రైతులు ఆవేదన చెందుతున్నారని వారన్నారు. తక్షణమే మక్కలను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రంలోని మక్కలు నిల్వ ఉంటే అకాల వర్షాల వల్ల రైతుల తీవ్ర నష్టం వస్తుందని తక్షణమే మక్కలను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. రైతులకు వేసిన పంట కు ఆన్లైన్ లో కూడా నమోదు చేయలేదని ఆన్లైన్లో చేసిన రైతులు వరకే కొనుగోలు చేస్తామని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయని ఆన్లైన్ చేయకపోవడం ఎవరి పొరపాటు అని రైతులు వేసిన పంట రైతులు ఎంత వ్యవసాయం చేస్తున్నారో వ్యవసాయ శాఖ అధికారులకు తెలియదా అని వారన్నారు. రైతులు ఎంత పంట పండించారో వ్యవసాయ శాఖ అధికారులు యాప్ లో రికార్డ్ చేయలేదని దీనివలన రైతులకు భారి నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆదివాసి రైతుల సమస్యలను అర్థం చేసుకొని కొనుగోలు కేంద్రానికి తెచ్చిన మక్కలను ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా కొనుగోలు చేయాలని కొనుగోలులో జాప్యం జరిగిన లారీలు సరిగా లేకపోయినా రైతులు ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని దీనివలన కింటాకు రైతుకి 600 రూపాయల నుండి 800 రూపాయల వరకు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని మార్కెట్ చైర్మన్ సంబంధిత అధికారులు పట్టించుకోవాలని మండల కేంద్రంలో ఈ యాసంగి పంట రెండు లక్షల క్వింటాల మక్కలు దిగుమతి అయిందని కింటాకు మొక్కలకు ప్రభుత్వం 2400 రూపాయలు కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రంలో రైతులకు మంచినీరు నీడ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు పట్టాలు కూడా ఏర్పాటు చేయాలని వారు అన్నారు.

## ప్రజల సహకారం చాలా అవసరం...

**- చోరీల నియంత్రణకు పోలీసులకు సహకరించండి**

**- ఆదర్శప్రాయంగా నిలిచిన రామవరం ఎస్సీబీ నగర్ వాసులు**




**కొత్తగూడెం క్రైమ్, మే 4 ప్రభాతవార్త:** నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న నేరాల నేపథ్యంలో కాలనీల భద్రతను బలోపేతం చేయాల్సిన అవసరం అత్యవసరంగా మారింది. ఈ తరుణంలో రామవరం ఎస్సీబీ నగర్ వాసులు ఆదర్శప్రాయంగా ముందుకొచ్చి భద్రతపై చైతన్యాన్ని ప్రదర్శించారు. టూ టౌన్ సీఐ డి. ప్రతాప్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన సమావేశానికి స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమావేశంలో సీఐ డి. ప్రతాప్ మాట్లాడుతూ... కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. దొంగతనాలు, అనుమానాస్పద కదలికలు, రాత్రివేళల్లో జరిగే అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేస్తాయని వివరించారు. సంఘటనలు జరిగిన వెంటనే గుర్తించేందుకు, నిందితులను గుర్తించేందుకు ఇవి కీలక ఆధారాలుగా ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్‌ప్రజల సమన్వయం ఉంటేనే కాలనీల్లో పూర్తి భద్రత సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహనతో ప్రేరేపితమైన కాలనీ వాసులు ఉత్సాహంగా స్పందించారు. భద్రతపై తమ బాధ్యతను గుర్తిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించారు. కేవలం ఒక గంటలోనే ప్రజలు రూ.60,000 సమీకరించడం విశేషంగా నిలిచింది.

## కేరళలో కాంగ్రెస్ విజయం వెనుక రేవంత్,పొంగులేటి కృషి: కొత్వాల



**పాల్వంచ టౌన్, మే 4,ప్రభాతవార్త:** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఘన విజయం సాధించడం వెనుక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన విస్తృత ప్రచారం కీలక పాత్ర పోషించిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పేర్కొన్నారు.కేరళలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించిన కేరళ ప్రజలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, కేరళ ఫలితం దానికి నిదర్శనమని అన్నారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని, రాహుల్ గాంధీ ప్రధానిగా ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయని కొత్వాల అభిప్రాయపడ్డారు.

## శ్రీ కోదండ రామాలయ జీర్ణోద్ధరణ ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**పాల్వంచ టౌన్,మే 4,ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని సంజయ్‌నగర్‌లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జీర్ణోద్ధరణ సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధి కోసం చేపట్టిన పనులు పూర్తికావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమాన్ని జరిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,ఆలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 48వ డివిజన్ కార్పొరేటర్ ధరావత్ నరేష్ హాజరై భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ, ఆలయాలు సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలుస్తాయని,ఇటువంటి కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు,భక్తులు పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు.

## రైతు వేదికలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం



**పాల్వంచ టౌన్, మే 4,ప్రభాతవార్త:** జగన్నాథపురం రైతు వేదికలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.మట్టి పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే పంట దిగుబడి, నాణ్యత పెరుగుతాయని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత దెబ్బతింటుందని, సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు సేంద్రియ పద్ధతులు అనుసరించాలని సూచించారు.అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించి, కార్యక్రమంలో రైతులకు వాటిని పంపిణీ చేశారు.ఈ కార్డుల ద్వారా భూమిలోని పోషకాల స్థితిని తెలుసుకుని శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబిస్తే ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అధికారులు వివరించారు.కార్యక్రమంలో రైతుల సమస్యలు, పంటల పరిస్థితి, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఓ పి.ఎస్. శంకర్, ఏఈఓ సత్యం, సర్పంచ్ అనిత, ఎంపీవో కేశవరావు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## విద్యుత్ అభివృద్ధి పనులు వేగవంతం



**పాల్వంచ టౌన్ ,మే 4,ప్రభాతవార్త:** పట్టణంలో నిరంతర,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు డివిజన్ ఇంజనీర్ ఎస్సీ నందయ్య తెలిపారు. ఇటీవల చేపట్టిన పనుల్లో భాగంగా జగన్నాథపురం,నాగారం ప్రాంతాల్లో 33/11 కెవి సబ్‌స్టేషన్లలో 3.15 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను తగ్గించినట్లు చెప్పారు.జిల్లాలోనే మొదటిసారిగా పాల్వంచలో జిల్లా స్టోర్స్ కార్యాలయం నిర్మాణం జరుగుతుండగా,ఇది పూర్తైతే వినియోగదారులకు అవసరమైన మెటీరియల్ స్థానికంగానే అందుబాటులోకి రానుంది.అలాగే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు,పాత బ్రేకర్లు, ఏబి స్విచ్‌లు ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయి.సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు,కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు,పాత లైన్ల మార్పిడి,పెద్ద సైజు విద్యుత్ వైర్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టారు.ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చడం, రోడ్డు విస్తరణకు అనుగుణంగా లైన్ల మార్పులు కూడా జరుగుతున్నాయి. శ్రీనివాస కాలనీ, పాండురంగాపురం ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్ల పనులు కొనసాగుతుండగా, సీతారాంపట్నం సబ్‌స్టేషన్‌లో సంరక్షణ పనులు చేపట్టారు.ఈ అభివృద్ధి పనుల నేపథ్యంలో ముందస్తు సమాచారం ఇచ్చి మాత్రమే విద్యుత్ అంతరాయాలు కల్పిస్తున్నామని, సాధారణంగా ఎలాంటి కోతలు లేవని అధికారులు స్పష్టం చేశారు.అయితే అనివార్య పరిస్థితుల్లో కొన్నిచోట్ల తాత్కాలిక అంతరాయాలు ఉండొచ్చని పేర్కొంటూ,ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది.




## ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహణ...

**విద్యుత్ భద్రత మీ చేతుల్లోనే జాగ్రత్తే ప్రాణ రక్షణ: ఎస్ ఈ వెల్లడి**

**కొత్తగూడెం, మే 4 ప్రభాతవార్త:** గృహ వినియోగదారులు ముఖ్యంగా రైతులు తమ దైనందిన జీవితంలో విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. జీరో ప్రమాదాల లక్ష్యంగా పెట్టుకుని మే 1 నుండి 7 వరకు సర్కిల్ వ్యాప్తంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సర్కిల్ పరిధిలో అధికారులు, సిబ్బంది వాల్ పోస్టర్స్, కర పత్రాలు పంపిణీ చేస్తూ గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఈ పిలుపునిచ్చారు.

**ప్రతి వినియోగదారు తప్పక పాటించాల్సిన భద్రతా సూచనలు**

1. వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టే వైర్లు, సపోర్ట్ వైర్లు, స్విచ్ బోర్డులు, పరికరాలను తాకరాదు.

2. తెగిపోయిన, వేలాడుతున్న లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో తాకవద్దు. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండి.

3. బట్టలు ఆరవేసే జి.ఐ. దండెలపై విద్యుత్ వైర్లు దాటితే షాక్ ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్లాస్టిక్ దండెలను మాత్రమే ఉపయోగించండి.

4. ఇంటి ముందు ఉన్న రేకులు, మెటల్ షీట్లు, గేట్లు మొదలైన వాటికి విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉన్నందున వైర్లు వాటిని తాకకుండా జాగ్రత్త వహించాలి.

**రైతు సోదరులకు జాగ్రతలు...**

1. వ్యవసాయ మోటార్లు, ఫుట్ వాల్వులు, పైపులు తడిగా ఉన్నప్పుడు తాకరాదు. 2. పంపుసెట్లు, స్టార్టర్లు తప్పనిసరిగా సరైన ఎర్తింగ్‌తో ఉండాలి.3. ఎర్తింగ్ లేని మోటార్లు, జి.ఐ పైపులు, ఫుట్ వాల్వులు అత్యంత ప్రమాదకరం. 4. విద్యుత్ పనులను స్వయంగా చేయకుండా అర్హత కలిగిన ఎలెక్ట్రీషియన్ ద్వారా మాత్రమే చేయించాలి. 5. వ్యవసాయ మోటార్లకు జాయింట్లు లేని నాణ్యమైన సర్వీస్ వైర్లు మాత్రమే వినియోగించాలి. 6. ఇంటి వైరింగ్‌కు సరైన ఎర్తింగ్ తప్పనిసరి.

7. ఐఎస్ఐ మార్క్ గల నాణ్యమైన ప్లగ్గులు, స్విచ్‌లు, ఛార్జర్లు మాత్రమే ఉపయోగించాలి.

8. సెల్‌ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో మాట్లాడకండి – ముందుగా ఛార్జింగ్ ఆఫ్ చేయండి.

9. పశువులను మేతకు తీసుకువెళ్తున్నప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల దగ్గరకు వెళ్లనీయకండి.

10. కాపరులు అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలి.

11. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, రిపేర్లు ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు.

12. ఏబి స్విచ్‌లు ఆపరేట్ చేయడం నిషేధం.

13. కాలిన తీగలను స్వయంగా సరిచేయకూడదు.

14. ఎవరికైనా కరెంట్ షాక్ తగిలితే వెంటనే చేతులతో తాకవద్దు.

15. కర్ర లేదా ప్లాస్టిక్ వంటి విద్యుత్ ప్రసారం కాని వస్తువుతో వేరు చేయాలని చెప్పారు.

16. ఇనుప కూలర్లు ఆన్ లో ఉండగానే నీళ్లు పోయకూడదు, ప్లాస్టిక్ కూలర్లు వాడటం ఉత్తమం అన్నారు.

17. తీగల క్రింద, టెంట్ లు, జెండా గద్దెలు కట్టరాదు, లైన్ల మధ్యల నుంచి ఇనుప నిచ్చెనలు తీసుకు వెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. దేవుళ్ళ విగ్రహాలు తీసుకు వెళ్ళేటప్పుడు లైన్ లకు తాకనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

18. కరెంట్ వైర్లతో చేపలు పట్టరాదు, పంట పొలాలను అడవి పందుల భారీ నుండి రక్షించడానికి కరెంట్ ఫెన్సింగ్ పెట్టరాదు చట్ట రీత్యా నేరం అన్నారు.

19. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఈ తెలిపారు. అందువల్ల ప్రతి వినియోగదారు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఐఎస్ఐ మార్క్ గల పరికరాలను ఉపయోగించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఈ భద్రతా సూచనలు పాటించలని విద్యుత్ అధికారుల సేవలు పొందాలని కోరారు.

20. ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 టోల్ ఫ్రీ నంబర్ లో సంప్రదించాలని చెప్పారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి ....

**డిప్యూటీ సీఎం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆదుకోవాలి ...**

**నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**

**మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి**

**నిబంధనను లేకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలి**

**పాతర్లపాడు లోనే సుమారు రూ.2 కోట్లు నష్టం...**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్..**

**చింతకాని ప్రభాతవార్త మే 4:**





ప్రభుత్వ నిరక్ష     ్యం వల్లే అగ్నికి రైతుల పంట ఆహుతి అయిందని, ఎటువంటి నిబంధనలు లేకుండా పూర్తిస్థాయిలో రైతుల పంటను కొనుగోలు చేయాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో ఆదివారం అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంటను, మొక్కజొన్న బస్తాలను, గొర్రెల ను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సిపిఎం బృందం సోమవారం పరిశీలించారు ఈ సందర్భంలో అగ్నికి ఆహుతైన ఐదు ఎకరాల కుప్పబోసిన మొక్కజొన్న కంకులను, పొలంలోనే ఎకరంన్నర పంటను వారు పరిశీలించారు అదేవిధంగా అగ్నికి ఆహుతైన 25 గొర్రెలను, మేకలను పరిశీలించారు అనంతరం మృతి చెందిన గొర్రెల కాపరి ఓబినబోయిన వీరబాబును పరామర్శించారు. వీరబాబు కి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా రైతులు తాము నెల రోజుల నుంచి పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వారికి వివరించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం అధికారుల తమ పట్ల అనుసరిస్తున్న నిరక్ష     ్య వైఖరిని రైతులు సిపిఎం నాయకులకు వివరించారు కాలిపోతున్న మొక్కజొన్న పంటను, కాలిపోయి కండ్లు కోల్పోయిన గొర్రెలను మేకలను, వీరబాబు రోదనను చూసి నున్న నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, మడిపల్లి గోపాల్ రావు చలించి పోయారు ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రైతుల కష్టాలు పడుతుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. నాగలవంచ సొసైటీ పరిధిలో పాతర్లపాడు తో పాటు మరికొన్ని గ్రామాల రైతుల మొక్కజొన్నలను కాంటా వేసి గోడౌన్లకు తరలించకుండా పొలాలలో, కల్లాలలో ఉంచటం వల్లే ఆదివారం వచ్చిన మంటల్లో సుమారు 42 మంది రైతులకు చెందిన 120 ఎకరాల పంట కాలిపోయిందన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయల నష్టం జరిగిందన్నారు. ఇందులో కొందరు పంట పూర్తిగా కాలిపోగా మరికొందరి పంట పాక్షికంగా కాలిపోయిందన్నారు. రైతుల పంటను ఒకవైపు కొనుగోలు చేస్తామని చెబుతూ మరొకవైపు పంటను కొనుగోలు చేయకుండా రోజుల తరబడి పొలాలలో, కల్లాలలో ఉంచటం వల్ల



రైతులకు ఈ నష్టం జరిగిందన్నారు. ఎటువంటి షరతులు, నిబంధనలు లేకుండా రైతు వద్ద ఉన్న మొక్కజొన్న పంటను మద్దతు ధరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో బాధితు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కమిషన్ల కోసం అయితే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వస్తారని, సుమారు రెండు కోట్ల రూపాయల పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించకపోవడం దారుణం అన్నారు. కమిషన్ల కోసమే భట్టి విక్రమార్క పనిచేస్తున్నారు తప్ప రైతుల సమస్యల పట్టించుకోరని వారు ఘాటుగా విమర్శించారు. నేటికీ పొలాలలో, కల్లాలలో వేలాది క్వింటాల మొక్కజొన్నలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలను రైతుల నుంచి కొనుగోలు చేయలేమని, చేతకాదని ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను చూస్తుంటే కన్నీరు వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి చూస్తుంటే డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో రైతులకు ఇటువంటి పరిస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు. ఆదివారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మొక్కజొన్న చెత్తకు నిప్పి పెట్టారని, ఆ నిప్పు దహనంలా వ్యాపించి రైతుల పంటను అగ్నికి ఆహుతి చేసిందన్నారు. ఇదే సమయంలో పాతర్లపాడు గ్రామానికి చెందిన ఓబినబోయిన వీరబాబు తనకు చెందిన 200 గొర్రెలను పొలాల నుంచి ఇంటికి వస్తున్న సమయంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒక్కసారిగా వచ్చిన మంటలు, ఈదురు గాలులతో 200 గొర్రెలు ఆ మంటలో చిక్కుకుపోయాయన్నారు. భారీ ఎత్తున పొగ కమ్ముకోవటంతో పాటు గొర్రెల చుట్టూ మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో గొర్రెలు ఎటు వెళ్లలేక మంటలలోనే చిక్కుకుపోయాయి అన్నారు. మంటలలోనే 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయన్నారు. ఆదివారం రాత్రి మరో 10 గొర్రెలను మృతి చెందాయన్నారు. సుమారు 30 గొర్రెలు ఆ మంటలలో కాళీ కనిపించకుండా ఎటుపోయాయో తెలియటం లేదన్నారు. మరో సుమారు 50 గొర్రెల వరకు పాక్షికంగా కాలిన గాయాలతో ఉన్నాయన్నారు. సుమారు పది గొర్రెల వరకు మంటల వల్ల కళ్ళు కోల్పోయన్నారు. వీరబాబు కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, పాతర్లపాడు సర్పంచ్ ఓబినబోయిన లక్షి     ్మ, సిపిఎం నాయకులు ఓబినబోయిన అచ్చయ్య, వత్సవాయి జానకి రాములు, కొండ్రు జానకి రాములు, కాటా బత్తిని వీరబాబు తోటకూర వెంకట నరసయ్య, ఆలస్యం రవి, దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు, పాతర్లపాడు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో బాధిత రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దద్దమ్మ ప్రభుత్వం కొనసాగుతుంది..

**పాతర్లపాడు లో ఘోర అగ్ని ప్రమాదంలో 80 ఎకరాలు పంట కాలిపోయింది..**

**వీరబాబుకు చెందిన వందల గొర్రెలు సజీవ దహనమయ్యాయి...**

**నష్టం జరిగిన పట్టించుకునే నాధుడే లేడు..**

**అబద్ధాలుచెప్పి అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం..**

**పంట నష్టాన్ని, చనిపోయిన గొర్రెలను పరిశీలించిన కమల్ రాజు**

**కలెక్టర్ తో మాట్లాడి వెంటనే ఆదుకోవాలని కోరిన వైనం...**

**రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై రాస్తారోకో...**

**చింతకాని ప్రభాతవార్త మే 4:** రాష్ట్రంలో చేతగాని దద్దమ్మ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు దుయ్యబట్టారు మండలంలో పాతర్లపాడు గ్రామంలో అగ్ని ప్రమాదం ద్వారా 80 ఎకరాలు మొక్కజొన్న పంట 100ల సంఖ్యలో గొర్రెలు కాలిపోవడం జరిగింది అట్టి రైతులను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, లింగాల కమల్ రాజు , చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వామపక్ష సిపిఎం పార్టీ నాయకులతో కలిసి నష్టపోయిన రైతులను పరామర్శించరూ అనంతరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు, ప్రమాదం జరిగి రెండు రోజులు అవుతున్న కనీసం స్పందించని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా



ఖండిస్తూ ధర్నా నిర్వహించరూ, తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు స్పష్టమైన హామీ లిఖిత పూరకంగా రావడంతో ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రైతు నాయకులు మంకెన రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పోనుగోటి రత్నాకర్, గడ్డం శ్రీనివాస్,సామినేని అప్పారావు,వంకాయలపాటి లచ్చయ్య, మన్ని కృష్ణప్రసాద్, కోపూరి నవీన్, నాదెండ్ల వెంకట్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.




## మండలంలో గాలి దుమారం వల్ల విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఇబ్బంది

**బోనకల్, ప్రభాతవార్త:**

పునరుద్ధరణ చర్యలు వేగవంతంచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు మండలంలో ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా సంభవించిన గాలి దుమారం కారణంగా వివిధ గ్రామాలలో విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్నది. ముఖ్యంగా 33కెవి బోనకల్ ఫీడర్ పరిధిలో జానకిపురం గ్రామ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు కూలిపోవడంతో 4 సంఖ్యలో 33కెవి విద్యుత్ స్తంభాలు విరిగిపోయినవి.అదేవిధంగా, బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో విద్యుత్ కండక్టర్ లైన్ తెగిపోవడం, వల్లాపురం గ్రామ సమీపంలో 33కెవి ఇన్సులేటర్ విరిగిపడటం విద్యు స్తంభాలు విరగడం జరిగింది. అదనంగా, 11కెవి మరియు ఎల్టి లైన్లపై భారీగా చెట్లు పడిపోవడంతో అనేక గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.ఈ పరిస్థితికి స్పందించిన విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే చర్యలు చేపట్టి, బోనకల్లు సెక్షన్ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ల సహాయంతో విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతంగా ప్రారంభించారు. విరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయడం, తెగిపోయిన తీగలను సరిచేయడం, లైన్లపై పడిన చెట్లను తొలగించడం, అలాగే ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతోంది.గ్రామాల్లో విద్యుత్ లైన్లపై పడిన చెట్లను తొలగించుటలో ఆయా గ్రామాల సర్పంచులు మరియు స్థానిక ప్రజలు అందించిన సహకారం వలన పునరుద్ధరణ పనులు మరింత వేగంగా కొనసాగుతున్నాయి.విద్యుత్ సరఫరా పూర్తిగా పునరుద్ధరించేందుకు అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన పని చేస్తు విద్యుత్ సరఫరా పునరుద్దించారు.

## చింతకాని సొసైటీకి తాళం వేసిన రైతులు...

**సొసైటీ స్పెషల్స్ ఆఫీసర్ సందీప్ రైతులు పట్ల దురుసుగా ప్రవర్తించారంటూ ఆందోళన..**

**రైతులను ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టిన సందీప్‌ని సస్పెండ్ చేయాలంటూ బీస్మించుకున్న వైనం...**

**తహసీల్దార్ చొరవతో సద్దుమణిగిన వివాదం...**

**చింతకాని ప్రభాతవార్త మే 4:** చింతకాని మండలానికి ఎగుమతి కి లారీలు టెండర్ దక్కించుకున్న భద్రం ద్వారా లారీలు ఎక్కడికి



పంపిస్తున్నారు ..? ఆ లారీలు మాకెందుకు పంపించడం లేదు..? కనీసం ట్రాక్టర్ల కైనా పర్మిషన్ ఇయ్యండి అంటూ చింతకాని సొసైటీ స్పెషలాఫీసర్ సందీప్ ని రైతులు ఫోన్లో అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పి వారి పట్ల అసభ్య పదజాలంతో దురుసుగా స్పెషల్ ఆఫీసర్ ప్రవర్తించాడంటముతో చింతకాని సొసైటీ కార్యాలయానికి తాళం వేసిన ఘటన సోమవారం ఉదయకాలం చోటుచేసుకుంది రైతులు తెలిపిన వివరాల మేరకు చింతకాని సొసైటీ పరిధిలో జగన్నాథపురం మాత్కేపల్లి గ్రామాలకు చెందిన రైతులు కాటాలు వేసి రోజులు గడుస్తున్నా గాని కనీసం ఎగుమతి చేయకపోవడంతో లారీలు ఎప్పుడు పంపిస్తారని అడుగుదామని చింతకాని సొసైటీ కార్యాలయానికి వచ్చామని దీంతో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ లేకపోవడంతో చరవాణి ద్వారా మాట్లాడదామని ఫోన్ చేస్తే నువ్వు ఎవడివి పోన్ చేసి అడగటానికి అంటూ మాకెందుకు ఫోన్ చేస్తున్నావ్ నీకెందుకు సమాధానం చెప్పాలని వివిధ రకాల పదజాలంతో దుర్భాషలాడటం జరిగిందని వారు అన్నారు దీంతో ఆగ్రహించిన రైతన్నలు సొసైటీ కార్యాలయానికి తాళం వేసి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు రైతుల పట్ల దురుసు ప్రవర్తనతో దుర్భాషలాడిన స్పెషలాఫీసర్ సందీప్ ని సస్పెండ్ చేయాలంటూ నినాదాలతో కార్యాలయం ముందు భీష్మించుకున్నారు దీంతోస్పందించిన తాసిల్దార్ బాబ్జి ప్రసాదు కార్యాలయానికి చేరుకొని రైతన్నలతో చర్చించి స్పెషలాఫీసర్ సందీప్ కి ఫోన్ చేసి వివరణ తెలుసుకుని రైతులు పట్ల నేను అలా అనటం పొరపాటు జరిగిందని ఒప్పుకోవటంతో వివాదం కాస్త సద్దుమణిగింది...

# అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు...

- సుజాతనగర్ మండలంలోని చెరువులలో నల్ల మట్టికి అనుమతి
- నీటి పారుదల శాఖ సబ్ డివిజనల్ డిఈ గంజి భాస్కర్

సుజాతనగర్, మే 4 ప్రభాతవార్త: నల్ల మట్టి తొలకల్లో నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నీటి పారుదల శాఖ సుజాతనగర్ సబ్ డివిజనల్ డిఈ గంజి భాస్కర్ హెచ్చరించారు. సోమవారం సుజాతనగర్ ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండలంలో ఉన్న చెరువులలో రైతులకు తమ పంట పొలాలకు నల్ల మట్టి తోలుటకు అనుమతులు మంజూరు చేస్తున్నామని తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువులలో నీటి సామర్థ్యం పెంచేందుకు రైతులకు తమ పంట పొలాలు కు చెరువులోని నల్లమట్టి వేయడం వలన పెరిగి పంటలు సమృద్ధిగా పెరుగుతాయని తెలిపారు. నల్లమట్టి కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ తో మంగపేట లోని సబ్ డివిజనల్ కార్యాలయంలో సంప్రదించడం వలన వెంటనే అనుమతులు మంజూరు చేస్తామన్నారు. ఉదయం నుండి



సాయంత్రం వరకు మాత్రమే నల్ల మట్టి ట్రాక్టర్ల ద్వారా తోలుటకు అనుమతి మాత్రమే ఉందన్నారు చెరువు శిఖం భూములవారికి మట్టి వేయడానికి వీలు లేదన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి దరఖాస్తు చేసుకుంటే వారికి ఉచితంగా అనుమతి మంజూరు చేస్తామన్నారు. రోడ్డు వెంచర్లకు కావలసినవారు సీనరేజ్ చార్జెస్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, నీటిపారుదల శాఖ ఏఈ కిషోర్, వర్క్ ఇన్స్పెక్టర్ పోతురాజు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం డివిజన్ వార్త

చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి...

- సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం

కొత్తగూడెం టౌన్, మే 4 ప్రభాతవార్త: సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్ లో ఇటీవల వెల్లడించిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 28వ డివిజన్ కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి కృ, గౌరవ అతిథిగా కోనేరు ట్రస్ట్ చైర్మన్, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి లయన్ కోనేరు పూర్ణచంద్రరావు (పెదబాబు)హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనేరు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... పదవ తరగతి అనేది భవిష్యత్తు జీవితానికి మైలురాయి అని భవిష్యత్తులో తమకు ఇష్టమైన చదువులు చదువుకొని ఎలాంటి ఒత్తిడిలకు లోనవ్వకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రైవేట్ కాలేజీలలో కానీ ఇతరత్రా కానీ పేద విద్యార్థిని విద్యార్థులకు ఏ అవసరత వచ్చిన కోనేరు ట్రస్టు ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. కార్పొరేటర్ జల్లి శ్రీ లక్ష్మీ కృ మాట్లాడుతూ... విద్య పట్ల ప్రతి ఒక్కరు మక్కువ చూపి ఉన్నత చదువులు చదవాలని, కుటుంబానికి ఆర్థిక భరోసా అందించి



తల్లిదండ్రులకు సహాయపడాలని కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కుటుంబానికి, ప్రాంతానికి, జిల్లాకు,మంచి పేరు తీసుకురావాలని,ఈ యొక్క సన్మానం ద్వారా విద్యార్థులందరూ ప్రోత్సహించబడి భవిష్యత్తు చదువులకై ఒ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని అన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో శాలువా కప్పి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సత్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, బంగారి హరి, కంచం నాగయ్య,కంచం గురువులు, సామల మల్లికార్జున్, ఆనంద్, కంచం సందీప్ యాదవ్, షబ్బీర్, వసంత డివిజన్ పెద్దలు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం...

- నిబంధనలపై అవగాహన ఉండాలి

కొత్తగూడెం టౌన్, మే 4 ప్రభాతవార్త: జిల్లాలో భానుడి భగభగలకు జనం అల్లాడిపోతున్న తరుణంలో, వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం రూ. 4 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని మైనారిటీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ ద్వారా అందే ఈ పరిహారం పొందాలంటే కొన్ని కీలక నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. వడదెబ్బతో వ్యక్తి మరణించిన వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో తప్పనిసరిగా పోస్టుమార్టం నిర్వహించాలని, మరణించిన రోజున వాతావరణ శాఖ రికార్డుల ప్రకారం ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని స్పష్టం చేశారు. చనిపోయిన బాధితుని ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం రిపోర్ట్, మరణ ధృవీకరణ పత్రం, వారసుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, బ్యాంక్ వివరాలతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని అనంతరం కలెక్టర్ ఆమోదంతో నేరుగా నామినీ ఖాతాలో నగదు జమ అవుతుందని వివరించారు. గతంలో ఈ పరిహారం 50,000 లు ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం దీన్ని 4 లక్షలకు పెంచడం జరిగిందని, అర్హులైన ఏ ఒక్కరూ సమాచార లోపం వల్ల నష్టపోకుండా ఈ పథకంపై క్షేత్రస్థాయిలో అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ పథకం పట్ల వివరాలకై 8520860785 నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

# తూము చౌదరి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

కొత్తగూడెం టౌన్, మే 4 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్లో నిర్వహించిన తూము వెంకటేశ్వర చౌదరి శేషు కుమారి దంపతుల కుమారుడు దుర్గా వినీల్ వివాహ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో కళకళలాడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం...

కొత్తగూడెం టౌన్, మే 4 ప్రభాతవార్త: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కొత్తగూడెంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కొత్తగూడెం ఐఎన్టీయూసీ ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు జలీల్, రాష్ట్ర ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నలుగురు కార్మికులను శ్రమశక్తి అవార్డులతో సన్మానించారు. కార్యక్రమంలో జలీల్ మాట్లాడుతూ... కార్మికుడు కేవలం శారీరక శ్రమ చేసే వ్యక్తి మాత్రమే కాకుండా ఒక సృష్టికర్త అని తెలిపారు. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ఇల్లు, రోడ్డు, ఫ్యాక్టరీ వంటి అన్ని వ్యవస్థలు కార్మికుల కృషితోనే నిలబడతాయని అన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో గడ్డం వెంకటస్వామి గారు కూడా కార్మికుల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలలో పీతాంబరం - మే డే సందర్భంగా శ్రమశక్తి అవార్డు అందుకొని కార్మిక సేవలో విశిష్ట కృషి చేసినందుకు సన్మానించబడ్డారు. ఎం.ఏ. మజీద్ (వైటీపిఎస్ పవర్ ప్లాంట్) - 20 సంవత్సరాలుగా యూనియన్కు నిబద్ధతతో సేవలందిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. బూరుగుల విజయభాస్కర్ (బాబీ) (కేటీపీఎస్, పాల్వంచ) - అటెండర్ స్థాయి నుండి సీనియర్ అసిస్టెంట్ స్థాయికి ఎదిగి, కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఈ అవార్డులు హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో మంత్రి చేతుల చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మీదుగా ప్రదానం చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు.



# నేల పరీక్షలతోనే లాభదాయకమైన సాగు సాధ్యం

- శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తేనే రైతులకు అధిక దిగుబడి, ఆదాయం
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, మే 4 ప్రభాతవార్త: నేల పరీక్షలతోనే లాభదాయకమైన సాగు సాధ్యమవుతుందని, ప్రతి రైతు తన భూమి స్వభావాన్ని తెలుసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా చుంచుపల్లి మండల పరిధిలోని ఎస్సీబీ నగర్ రైతు వేదికలో సోమవారం నిర్వహించిన "రైతు మహోత్సవం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాస్త్రవేత్తలతో చర్చించి భూమిలోని ఖనిజాల స్థితి, పీహెచ్ విలువలు, నేల స్వభావం వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రైతు ఉద్దేశించి మాట్లాడుతూ... మనిషికి రక్తపరీక్షలు ఎంత అవసరమో, భూమికి కూడా పరీక్షలు చేసి దాని ఆరోగ్యాన్ని కాపాడటం అంతే ముఖ్యమని వివరించారు. భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుంటేనే రైతులకు కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందన్నారు. సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, ముఖ్యంగా అవసరానికి మించి యూరియా, ఇతర రసాయనాల వినియోగాన్ని పరిమితం చేయాలని సూచించారు. మార్కెట్లో ఏ పంటకు డిమాండ్ ఉందో గమనించి అవే పంటలు సాగు చేయాలని, సాగునీటిని ఆదా చేస్తూ భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు.



సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రకృతిని కాపాడుతూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చని తెలిపారు. ఏడు రోజుల పాటు సాగే ఈ అవగాహన కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత మరింత పెరుగుతుందని, రైతుల పిల్లలు కూడా ఈ వృత్తిపై మక్కువ పెంచుకుని ఆధునిక పద్ధతులతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆకాంక్షి ంచారు. శాస్త్రం తోడైతేనే రైతు భవిష్యత్తు బలంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గణేష్ చౌహాన్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్య అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి**

**- పెండింగ్ భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**- కలెక్టరేట్లో అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం మే 04, ప్రభాతవార్త:**

ప్రాధాన్య అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన ప్రాధాన్య అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇల్లందు రోడ్ వద్ద ఉన్న నిర్మాణాన్ని రేన్నోవేషన్ చేసి ఫ్రూట్ మార్కెట్ స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనలు సమయానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫ్రూట్ మార్కెట్ కాంపౌండ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించి నిధులు మంజూరు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిల్పారామం కోసం ఇప్పటికే 9 ఎకరాలు ఇవ్వడం జరిగిందని, అదనంగా 3 ఎకరాలు 21 గుంటలు అవసరమని, వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను సమయానికి పూర్తి చేయాలని, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల్లో భాగంగా ప్రధాన సీవరేజ్ పైపులైన్ పనులను వేగవంతం చేయాలని, మొత్తం 8.5 కి.మీ పైపులైన్‌లో ఇప్పటికే 7.7 కి.మీ పూర్తి అయినందున మిగిలిన పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో ఎటువంటి మిక్సేజ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధంసలాపురం వద్ద ఎస్టీపీ పనులు త్వరలో ప్రారంభించాలని తెలిపారు. హరిత హోటల్ నిర్మాణానికి భూమి అప్పగించడం జరిగిందని, వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్యాకేజీ9లో కొంత మేరకు భూసేకరణ సమస్య ఉందని, స్థానికులతో చర్చించి త్వరగా పరిష్కరించాలని, తహసీల్దార్, సబ్ కలెక్టర్‌ను భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- 80 కంపెనీల ద్వారా 3200 పైగా ఉద్యోగ అవకాశాలు**

**- ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు**

**- ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**




**ఖమ్మం, మే04, ప్రభాతవార్త:**

నిరుద్యోగ యువతకు ఉపాధి దిశగా మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3200 పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియామక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రైవేట్ ఉద్యోగాలను నిరక్ష ్యం చేయకూడ దని స్పష్టం చేశారు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా, ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించు కోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. తనకు తెలిసిన ఒక వ్యక్తి 12 వేల వేతనంతో ఉద్యోగాన్ని ప్రారంభించి 8 సంవత్సరాల్లో లక్షల్లో సంపాదిస్తున్నారని ఉదాహరణగా పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. మనకు ఇతర లక్ష్యాలు ఉన్నప్పటికీ ఇలాంటి అవకాశాలను నిరక్ష ్యం చేయకూడదన్నారు. ఉద్యోగం ప్రారంభిస్తే ఆత్మవిశ్వాసం పెరిగి భవిష్యత్ లక్ష్యాలను సాధించేందుకు దోహదపడుతుందని, అలాగే విలువైన అనుభవం కూడా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్, డీట్, జిల్లా అధికారులు, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఈడిఎం దుర్గాప్రసాద్, డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు మధుసూదన్ ధన్యజీవి

**- సంతాప సభలో ఐజెయు రాష్ట్ర కార్యదర్శి రాంనారాయణ**




**ఖమ్మం మే 4, ప్రభాతవార్త:**

జర్నలిస్టుగా సుదీర్ఘ కాలం సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య సమాచార అధికారి మారబోయిన మధుసూదన్ ధన్యజీవి అని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరిస్తూ మధుసూదన్ వ్యవహరించారన్నారు. ఇటీవల మృతి చెందిన మారబోయిన మధుసూదన్ సంతాప సభ సోమవారం టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగింది. టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు మధుసూదన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో రాంనారాయణ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో దశాబ్ద కాలం పాటు మధుసూదన్ ఆంధ్రజ్యోతి ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వార్తల ద్వారా కృషి చేశారన్నారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజంతో మమేకమైన మధుసూదన్ ఎందరికో ఆత్మీయుడిగా ఉన్నారన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర నాయకునిగా నల్గొండ జిల్లా కార్యదర్శిగా పనిచేసి యూనియన్ బలోపేతం కోసం కృషి చేశారని రాంనారాయణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ముఖ్య సమాచార అధికారిగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన సఫలీకృతులయ్యారన్నారు. జర్నలిస్టులు వృత్తి బాధ్యతలతో పాటు కుటుంబం, ఆరోగ్య విషయాలపై దృష్టిసారించాలని రాంనారాయణ కోరారు. ఈ సభలో ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ నాయకులు ఎస్కె మోహినుద్దీన్, వై. మాధవరావు, టిజెఎఫ్ నాయకులు గుడ్దేటి రమేష్ బాబు ప్రసంగించగా జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కార్యదర్శి ఎన్. జనార్ధనాచారి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**- హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలి**

**- రాష్ట్ర మంత్రులు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీసీలో ఖమ్మం కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మే 4, ప్రభాతవార్త:**



పిపిసి కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు, వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు 49 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా అవసరాలకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి పిపిసి కేంద్రంలో అవసరమైన నిల్వలు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీరామ్, డిసిఓ, ఆర్టీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు, గోల్డ్ షాపుల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

**- మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 04:**
ప్రతి ఒక్క బ్యాంకు, గోల్డ్ షాపుల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు సబ్ డివిజన్ లోని బ్యాంకు అధికారులు, బంగారు షాపుల వ్యాపారస్తులు లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి భద్రత చర్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకులు, గోల్డ్ షాపుల భద్రత పట్ల నిఘా పెట్టాలని అన్నారు. బ్యాంకులు, గోల్డ్ షాపుల పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక , అలారం తో పాటు ,సీసీటీవీ కెమెరాను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో సరిచూసుకోవాలన్నారు. బంగారు షాపుల్లో నిర్వాహకులు తరచుగా తనిఖీలు చేసి పోలీసులకు సమాచారం అందజేయాలని అన్నారు. బ్యాంకులు ఏటీఎంల వద్ద సెక్యూరిటీ గార్డులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు పట్ల నిఘా పెట్టి వందకు డయల్ చేసి, పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశం లో మణుగూరు సీఐ నాగబాబు, ఈ బయ్యారం ఎస్సై సురేష్, కరకగూడెం ఎస్ఐ పి.వి.ఎన్ రావు. అశ్వాపురం ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

## ఆనందో బ్రహ్మ 2026 అవార్డు అందుకున్న తోకల రమేష్

**- ప్రపంచ నవ్వుల దినోత్సవంలో**

**డాక్టర్ తోకల రమేష్‌కు ఘన సత్కారం**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 04:**
నవ్వుల ద్వారా సమాజంలో ఆనందాన్ని పంచే ఉద్దేశంతో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ నవ్వుల దినోత్సవం2026 వేడుకలు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. మల్లెలమడుగు గ్రామానికి చెందిన ఐటిసి ఉద్యోగి తోకల రమేష్ అమెరికా లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా ఇటీవల డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించి, ఆనందోబ్రహ్మ పురస్కారం 2026 పురస్కారాన్ని అందజేసి ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటులు, నవ్వుల రారాజు, మాజీ మంత్రివర్యులు బాబు మోహన్, తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ స్వయంగా డాక్టర్ రమేష్ కు పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో యిమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్ యిమ్మడి రమేష్, ప్రముఖ కవి హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్, ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు కళారత్న మల్లం రమేష్, కన్వీనర్ మొగిలి గుణకర్, పలువురు ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అంతా నవ్వులతో, హాస్యంతో నిండిపోయి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రసంగాలలో నవ్వు మనసుకు ఔషధమని, జీవితం లో ఒత్తిడిని తగ్గించే శక్తి కలిగినదని వక్తలు పేర్కొన్నారు. సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ తోకల రమేష్ ప్రజల్లో ఆనందాన్ని పంచడంలో తనదైన గుర్తింపును సాధించారు. ఆయనకు లభించిన ఈ గౌరవం సమాజానికి ఆయన అందించిన సేవలకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తాను పొందిన గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజానికి సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఆర్థిక సంస్థలు భద్రతా ప్రమాణాలు విధిగా పాటించాలి

**- భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్**



**భద్రాచలం, ప్రభాతవార్త:** ఆర్థిక లావాదేవీలు నిర్వహించే బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు మరియు బంగారు తనఖా దుకాణాలు తప్పనిసరిగా కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాలని భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆదేశించారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో పట్టణంలోని పలు ఆర్థిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో జరుగుతున్న నేరాల పట్ల సంస్థలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సంస్థ లోపల మరియు వెలుపల హైడెఫినిషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాటి ఫుటేజీ కనీసం 30 రోజుల పాటు నిల్వ ఉండేలా చూసుకోవాలని, సెక్యూరిటీ శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, రాత్రి సమయాల్లో గస్తీని పెంచాలని సూచించారు. అలారం అత్యవసర సమయాల్లో పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సెంట్రల్ అలారం సిస్టమ్ ను అనుసంధానం చేసుకోవాలని, భారీ మొత్తంలో నగదును తరలించేటప్పుడు పోలీసులకు ముందస్తు సమాచారం అందించడం ద్వారా అవాంఛనీయ సంఘటనలను అరికట్టవచ్చని తెలిపారు. నగదు లావాదేవీలు నిర్వహించే ప్రతి చోటా భద్రత విషయంలో రాజీ పడకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎస్పి హెచ్చరించారు. ప్రజలు మరియు సంస్థల యజమానులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ నాగరాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**పినపాక, ప్రభాతవార్త, మే 05:**
మండల పరిధిలోని పలు గ్రామాలను అనుసంధానం చేసుకుంటూ ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చే ఉద్దేశంతో మణుగూరు డిపో ఆర్టీసీ బస్సు సర్వీస్ ను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్థానిక ప్రజలతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సర్వీస్ మండల పరిధిలోని ప్రధాన రహదారికి లోపల ఉన్న గ్రామాలైన ఇ బయ్యారం, పాతరెడ్డిపాలెం, వెంకట్రావుపేట, చింతల బయ్యారం, జగ్గారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును ఇచ్చిన హామీ మేరకు ప్రారంభిస్తున్నట్లు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు మహిళలు సులభంగా ప్రయాణించేందుకు ఆర్ టి సి బస్సు సర్వీసు ఎంతో ఉపయోగపడుతుందని అయన అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి తాను కృషి చేస్తానని అయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 04:**
పశ్చిమ బెంగాల్లో బిజెపి గెలిచిన నేపథ్యంలో మణుగూరు పట్టణంలో సోమవారం బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆనందం తో బిజెపి శ్రేణులు రంగులు పూసుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండలం, పట్టణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## రైతు వారోత్సవానికి రైతులు దూరం

**ఖాళీ కుర్చీలతో వెలవెలబోయిన రైతు వేదిక**

**అధికారులు రైతు వేదికల్లో..**

**రైతులు కొనుగోలు కేంద్రాలలో..**

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 04;**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవం సోమవారం అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిరుత్సాహంగా సాగింది. రైతుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో రైతులు హాజరు కావడంతో వేదిక వెలవెలబోయింది. ముందస్తుగా ప్రచారం చేసినప్పటికీ రైతుల స్పందన కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమానికి అధికారులు, సంబంధిత విభాగాల సిబ్బంది హాజరైనప్పటికీ రైతులు గైర్హాజరీ కారణంగా ఉద్దేశించిన లక్ష్యం నెరవేరలేదని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రైతులకు సంబంధించిన పథకాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఖాళీ కుర్చీల మధ్య సాగడం విచారకరంగా మారింది. రైతులు హాజరు కాకపోవటానికి, ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు లేక మగ్గుతుండగా రైతులు రైతు వేదిక వద్దకు ఎలా వస్తారు. కష్టనష్టాలను ఎదుర్కొని పండించిన పంట ఇప్పటికీ కూడా ఎర్రటి ఎండలో వడగాలులు మధ్య చిక్కుకొని రైతు దిగాలుగా చూస్తుంటే అధికారులు సమావేశాలంటూ రైతు వేదికలలో మీటింగ్లు పెడుతున్నారు అని పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా రైతు సమస్యలు తీరినప్పుడే రైతు ఏ సమావేశానికైనా వస్తాడు అనేది అధికారులు గుర్తించుకుంటే భవిష్యత్తులో పెట్టబోయే సమావేశాలు విజయవంతంగా కొనసాగుతాయి అని రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

## సింగరేణి కార్మిక సమస్యల పట్ల ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం

**ఈ నెలలో సమ్మె నోటీసు ఇస్తాం**

**సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కే.రాజ్ కుమార్**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 04:** సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కంపెనీ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందాయని కే.రాజ్ కుమార్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు సీ పీ ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిష్కారం చేయాలని అన్నారు. సింగరేణి కార్మికుల ఆరు డిమాండ్ల పై హామీ ఇచ్చిన ప్రభుత్వం చర్చలు పిలుస్తామని వాయిదాలు పెడుతుందని అన్నారు. కార్మికుల పిల్లలు కార్మికులకు వయసు దాటిపోతుందన్నారు. ఈనెల ఆఖరిలోపు సమ్మె నోటీసు సిద్ధం చేస్తున్నట్లు , అన్ని కార్మిక సంఘాలతో మాట్లాడుతున్నాం. కార్మిక వర్గ సమస్యలు సమ్మె ద్వారానే పరిష్కారం జరగనున్నట్లు, ఈనెల ఆఖరిలోపు పరిష్కారం చేయకపోతే సమ్మెకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య, బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ పాల్గొన్నారు.

## దళితులపై వేధింపులు ఆపకపోతే సహించేది లేదు



ఇల్లందు, మే 4, ప్రభాతవార్త:
సమాజంలో దళితులను చిన్నచూపు చూస్తూ వేధింపులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, న్యాయ పోరాటం కోసం పోరాడుతామని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్ లు తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు నాయకుడు పొలిమాటి జ్ఞాన సుందర్ ను అదే ప్రాంతంలోని వేరే కులానికి చెందిన ఓ కుటుంబం గత నాలుగు నెలలుగా వేధింపులకు గురి చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత మూడు నెలల క్రితం బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడని అనేకమార్లు స్టేషన్ అధికారులు కలిసి తన బాధను వెళ్ళబుచుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ బాధితుడిని వేధించే కుటుంబం పట్ల పోలీస్ శాఖ చర్యలు తీసుకోకపోవడంతో మరల వారు పెట్రేగిపోయి వేదనకు పాల్పడ్డారని ఆరోపించారు. దింతో బాధితుడు తమ నాయకత్వానికి అనేకసార్లు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాలతో బాధితుడిని కలిసి అతని గోడును విని న్యాయం చేయాలని కోరారు. బాధితుడిని తీవ్ర మనోవేదన గురి చేసిన కుటుంబంపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేనియెడల న్యాయపోరాటం కోసం ఉన్నత అధికారులు కలిసి వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇల్లందు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్, ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి, నాయకులు నిట్ట వెంకటేశ్వర్లు, బుయ్యని ప్రభుదాస్, ఎజ్జు దావీదు తదితరులు పాల్గొన్నారు.

## కొమరారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో గందరగోళం

**- తడిసిన పంటకు ప్రభుత్వం బాధ్యత వహించాలి: బీజేపీ**

ఇల్లందు అర్బన్, మే 4, ప్రభాతవార్త;





అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, కొమరారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులకు మరింత నష్టం వాటిల్లుతోందని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు. ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ మాట్లాడుతూ, మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల పంట తడిసి నష్టపోతుందని అన్నారు. లారీలను సమయానికి పంపకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. మార్కెట్ యార్డ్‌లో పంటను సకాలంలో తీసుకోకపోవడం వల్ల రైతులు మధ్యదళారులపై ఆధారపడే పరిస్థితి వస్తోందని, ఇది రైతులపై అన్యాయం అని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ వ్యవహార శైలి కూడా అనుమానాస్పదంగా ఉందని, రైతులను దళారుల వైపు మళ్లించేలా చర్యలు జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. రైతు పండించిన పంటకు సరైన ధర, సమయానికి కొనుగోలు కల్పించకపోతే రైతు స్థితి మరింత దయనీయంగా మారుతుందని తెలిపారు. "రైతు రాజు" అనే మాటలు వాస్తవంలో కనిపించడం లేదని, రైతు కూలీగా మారుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకుని, కొమరారం కొనుగోలు కేంద్రంలో ఉన్న మొక్కజొన్నను వెంటనే లారీల ద్వారా తరలించి రైతులకు నష్టం కలగకుండా చూడాలని, రేపటినుంచే ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలన్నారు. ఈ విషయంపై అన్ని పార్టీ నాయకులు స్పందించి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు.

## 22వ వార్డులో డ్రైనేజ్ సమస్యకు చెక్

ఇల్లందు అర్బన్, మే 4, ప్రభాతవార్త:
పట్టణంలోని 22వ వార్డులో కోర్ట్ ఏరియా మార్గదర్శిని పాఠశాల ఎదురు నుండి మాజీ కౌన్సిలర్ ఆకుల అంజలి ఇంటి వరకు ఉన్న పాత, చిన్న డ్రైనేజీ వల్ల కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యను వెంటనే గుర్తించిన ఆయన ప్రత్యేక నిధుల ద్వారా రూ.2.20 లక్షల వ్యయంతో 130 మీటర్ల పొడవున నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్రకు వార్డు సమస్యలను తెలియజేయగానే స్పందించి పనులకు సహకరించినందుకు స్థానిక ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. డ్రైనేజ్ నిర్మాణం పూర్తయిన తర్వాత నీటి నిల్వలు, దుర్వాసన సమస్యలు పూర్తిగా తొలగి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని



పేర్కొన్నారు. స్థానికులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రవీణ్, నరసింహారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు..

**- అక్రమ రవాణా జరిగితే 8712659111కు సమాచారం ఇవ్వాలి**

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై గో రక్షణ కమిటీ తో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గో రక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు వుంటాయని అన్నారు. పశువుల అక్రమ రవాణాను గమనిస్తే, వెంటనే 8712659111 కు, స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం అందించి సహకరించాలన్నారు. ఇప్పటికే జిల్లా సరిహద్దుల్లో ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించి, పట్టుబడిన పశువులను దగ్గరలోని గోశాలలకు తరలించాలని ఆదేశించామన్నారు. ఆవులు, దూడల అక్రమ రవాణా, అమ్మకం లేదా వధకు వ్యతిరేకంగా సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని అన్నారు. చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా జంతువుల కదలికలను పర్యవేక్షించడానికి అధికారులు మూడు షిఫ్టుల్లో చెక్‌పాయింట్‌లను ఏర్పాటు చేసారని అన్నారు. పశువుల రవాణాదారులు అందరూ పశువైద్యుల నుండి చెల్లుబాటు అయ్యే ధృవపత్రాలు, అధికారిక రవాణా రసీదులను కలిగి ఉండాలన్నారు. శాంతిని కాపాడటానికి జంతు సంక్షేమ నిబంధనలను పాటించడానికి పరిపాలనకు సహకరించాలని సంబంధిత వర్గాలందరికీ విజ్ఞప్తి చేశారు. ఏమైనా సమస్యలుంటే స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, మహేష్, సిఐ లు పాల్గొన్నారు.



## ఘనంగా ఇల్లందులో డాన్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లందు అర్బన్, మే 4 ప్రభాతవార్త:
ఇల్లందు పట్టణంలో నిర్వహించనున్న రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. బాల సాయి జ్ఞాపకార్థం, వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, వి.బి.సి.సి యూత్ సహకారంతో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, 3వ వార్డు కౌన్సిలర్ వంశీ, 10వ వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి డాన్స్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కళలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడటమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా ఈ పోటీలు నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. పోటీల వివరాలుఈ డాన్స్ పోటీలు 2026 జూన్ 14 (ఆదివారం) ఉదయం 9:00 గంటల నుంచి, ఇల్లందులోని సీఈఆర్ క్లబ్ వేదికగా నిర్వహించబడతాయి. విభాగాలు:వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ (సీనియర్, జూనియర్, సోలో, డ్యూయెట్ కేటగిరీలు)నగదు బహుమతులు వెస్ట్రన్ ఫోక్ (సీనియర్ గ్రూప్):1వ బహుమతి – ..25,116/–, 2వ బహుమతి – ..10,116/–, 3వ బహుమతి – ..5,116/– వెస్ట్రన్ ఫోక్ (జూనియర్ గ్రూప్):1వ – ..10,116/–, 2వ – ..5,116/–, 3వ – ..3,116/– క్లాసికల్ (సీనియర్ జూనియర్): 1వ – ..10,116/–, 2వ – ..5,116/–, 3వ – ..3,116/– సీనియర్ సోలో (వెస్ట్రన్ ఫోక్):1వ – ..5,116/–, 2వ – ..3,116/–, 3వ – ..2,116/– జూనియర్ సోలో (వెస్ట్రన్ ఫోక్):1వ – ..3,116/–, 2వ – ..2,116/–, 3వ – ..1,116/– సీనియర్ సోలో క్లాసికల్:1వ – ..5,116/–, 2వ – ..3,116/–, 3వ – ..2,116/– జూనియర్ సోలో క్లాసికల్:1వ – ..3,116/–, 2వ – ..2,116/–, 3వ – ..1,116/– డ్యూయెట్ (అన్ని విభాగాలు):1వ – ..5,116/–, 2వ – ..3,116/–, 3వ – ..2,116/– ప్రత్యేకతలుప్రతి పాల్గొనే వారికి సర్టిఫికెట్లు అందజేయబడతాయిపాల్గొనే కళాకారులందరికీ భోజన సదుపాయం కల్పించబడుతుందిముఖ్య నియమాలుపాల్గొనేవారు తమ పాటలను పెన్‌డ్రైవ్ లేదా



మొబైల్‌లో తీసుకురావాలిక్లాసికల్ డ్యాన్స్ గరిష్ట సమయం – 5 నిమిషాలుఫోక్ వెస్ట్రన్ డ్యాన్స్ గరిష్ట సమయం – 4 నిమిషాలుప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు ఉంటేనే బహుమతులు ఇవ్వబడతాయిన్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయంఈ పోటీలను విజయవంతం చేయడానికి ఇల్లందుతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన యువత, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## తల్లాడలో బిజెపి సంబరాలు

తల్లాడ, మే 04, ప్రభాతవార్త



మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడం పట్ల తల్లాడ మండల బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. రింగ్ రోడ్డు సెంటర్లో బాణా సంచా కాలుస్తూ మూడు రాష్ట్రాల్లో బిజెపి హవా కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపద వెంకట రామారావు, పెరిక కిరణ్, యద్దనపూడి శ్రీను, వాడపల్లి నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, సమ్మెట రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలి

తల్లాడ, మే 04, ప్రభాతవార్త

రైతులు భూసార పరీక్షా విధానం, ఎరువుల సమతూల్యతపై అవగాహన పెంపొందించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, భూసార పరీక్షా కేంద్రం అధికారి బి. ప్రకాష్ కోరారు. సోమవారం కుర్నవల్లి రైతు వేదికలో రైతు వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు పంటల వారీగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ పంటల మార్పిడి, పచ్చి రొట్ట ప్రాధాన్యత గురించి వివరించారు. అలాగే సమయానుకూలంగా పంటల పరిశోధన చేయడం ద్వారా తెగుళ్ళు పురుగులను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చని తెలిపారు. ప్రధానంగా భూసార పరీక్షలు రైతులు చేయించుకోవడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ, జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని కోరారు.



## పంచాయతీ సర్పంచ్, సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం

### చెరువుల నీటి నిల్వల పెంపుపై అవగాహన

దమ్మపేట, మే 4 ప్రభాతవార్త:

మండలంలోని పంచాయతీల సర్పంచ్‌లు, సెక్రటరీలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం చెరువుల నీటి నిల్వల పెంపుదల కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎంపిడిఓ రవీంద్రరెడ్డి మాట్లాడుతూ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు చెరువుల్లోని సారవంతమైన మట్టిని రైతులు తమ పొలాలకు వాడుకోవడానికి ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. వాణిజ్య అవసరాల కోసం నిర్దేశిత రుసుం చెల్లించి అనుమతులు పొంది మట్టి తోలుకునే అంశంపై వివరించారు. పంచాయతీల సర్పంచ్‌లకు, సెక్రటరీల ద్వారా చెరువు కింద రైతులకు, గ్రామ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన అనుమతులను ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, నీటి పారుదల !!శాఖ మండలపల్లి వారి ద్వారా తీసుకోవాలని సమావేశంలో సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, నీటిపారుదల శాఖ ఎఇఇలు గోపాలరావు, క ష్ణ, మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీల సెక్రటరీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమేరాలు తప్పని సరిగా ఉండాలి:ఎంఎస్ఐ

అశ్వారావుపేట రూరల్, మే 4 ప్రభాతవార్త:

బంగారు దుకాణ దారులు తప్పని సరిగా తమ దుకాణాల్లో సిసి కెమేరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎసఐ యయాతి రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బంగారు దుకాణ



యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసఐ మాట్లాడుతూ జ్యూయలరీ షాప్‌లలో జరుగుతున్న చోరీల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా దుకాణ దారులు జాగ్రత్తలు, తగు సూచనలు పాటించాలన్నారు. ప్రతీ షాప్‌లో సిసి కెమేరాలు, అలారం సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలని, సిసి కెమేరాలు పనిచేస్తున్నాయా లేదా ఎప్పటి కప్పుడు సరి చూసుకోవాలని, దుకాణం బయట కూడా కవర్ అయ్యేటట్లు సిసి కెమేరా ఏర్పాటు చేసుకొని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట రూరల్ మే 4 ప్రభాతవార్త :

దమ్మపేట మండలం మండలపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లినీ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రకాష్ నగర్ కాలనీలో నామ సత్యనారాయణ ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు ండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, దారా యుగంధర్, బుదే, కాసిని శ్రీను, రూపా రాం బాబు, అబ్దుల్ జిన్నా, మద్దెల పుల్లారావు, వెలుగోటి మహేష్, దండాబత్తుల కాంతారావు, గుడిపూడి రవి, కోళ్ళు శేఖర్, చెన్నారావు, మోరంపూడి జయ, పానుగంటి శ్రీను, ఈడ సత్యనారాయణ, కొండపల్లి కృష్ణమూర్తి, బొడుగు అంజయ్య, లంకా గాంధీ తదితరులు ఉన్నారు.



## దమ్మపేట లో బిజెపి సంబరాలు

దమ్మపేట రూరల్ మే 4 ప్రభాతవార్త :

ఎన్నికల ఫలితాల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయాన్ని నమోదు చేయడం పట్ల దమ్మపేట మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం మండలపల్లి ఎక్స్



రోడ్డులో బాంబులు కాల్చి, మిఠాయిలు పంచుతూ ఘనంగా విజయ సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో ఊహించని మెజార్టీతో విజయం సాధించడం బిజెపి నాయకత్వానికి, కార్యకర్తలకు గర్వ కారణం అన్నారు. ప్రజలు బిజెపి అభివృద్ధి పథకాలపై నమ్మకం ఉంచారు. ఇదే ఉత్సాహంతో, ఇదే స్ఫూర్తితో రాబోయే 2029 ఎన్నికల్లో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గొట్టిపుల్ల శ్రీనివాసరావు, ఉడుతనేని విశ్వేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగరాజు, ఎస్టీ మోర్చా కొరసా వీరభద్రం, సొరకయల సీతారాములు, జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి నాగుల చందు తదితరులు పాల్గొన్నారు

## నందిపాడులో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

అశ్వారావుపేట అర్బన్, మే 4 ప్రభాతవార్త:

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని నందిపాడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విభాగంలో ప్రొఫెసర్, హెడ్ ఐ.వి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి వలన సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. మార్కెట్ లోకి గిరాకీ ఉన్న పంటలను వేసుకోవడం ద్వారా లాభాలను పొందవచ్చని అన్నారు. అలాగే ఆయిల్ పామ్, ఇతర ఉద్యాన పంటల సాగులో రైతులకు గల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రవంతి మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులను పాటించి, యూరియా ను తక్కువగా వాడడం వలన కలిగే లాభాలను, విరివిగా వాడటం వలన కలిగే నేల, నీటి కాలుష్యాన్ని, వాతావరణ మార్పు ప్రభావాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గ, ఎడిఎ రవిచందర్, పంచాయతీ సెక్రెటరీ అలివేలు, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ బాబ్జీ, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



# కామేపల్లి మండలంలో పండుగ వాతావరణంలో రైతు వేదికల్లో రైతు వారోత్స వాలు

## రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీచేసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

## నేలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేసిన రైతులు

## నానో ఎరువులు,మట్టి నమూనా పరీక్షలు, ప్రకృతి వ్యవసాయం పై అవగాహన అలవర్చుకోవాలి

## సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలం లోని ఆరు రైతు వేదికలలో సోమవారం రైతు వారోత్స వ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.పొన్నెకల్లు రైతు వేదికలో తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటే శ్వరరావు పాల్గొని భూసార పరీక్ష విధాన ము, ఎరువుల సమతుల్యత,నానో ఎరువుల వాడకం ను వివరించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు పంటల వారీగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ నీటి నిర్వహణ, పంటల మార్పిడి, పచ్చి రొట్ట పంటల ప్రాధాన్యత గురించి కూడా వివరించడం జరిగింది.అదేవిధంగా సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్ళ, పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని దాని వల్ల పోషకాల లోపాలను గుర్తించి తద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని తెలపడం జరిగింది.ప్రభుత్వం రెవెన్యూ గ్రా మానికి ఒక సాయిల్ వాలెంటర్లను నియ మించిందని వారి ద్వారా గ్రామంలోని రై తుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించి తద్వారా వచ్చిన భూసార పరీక్ష కార్డు ద్వారా పోషక లోపాలను గుర్తించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ముఖ్యంగా రసాయన ఎరువుల వా డకాన్ని తగ్గించి సేంద్రియ,జీవన ఎరువుల వైపు రైతులు ఆలోచించాలని, సహజ సిద్ధమైన వ్యవసాయం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు రైతులకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు.సరైన పద్ధతిలో సరైన మోతాదులో సరైన సమయంలో ఎ రువులు యాజమాన్యం పాటిస్తే చాలా వరకు తెగుళ్ళ,పురుగుల బెడద ఉండదని వివరించారు.గత నెలలో మట్టి నమూనా లను సేకరించిన కొందరి రైతుల ఫలితాల కార్డులను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు.సాంప్రదాయ యూరి యాతో పోలిస్తే నానో యూరియాలో ఎంతో లాభదాయకంగా ఉంటుందని, ఇది నేరుగా పత్రాలపై పడి పత్ర రంధ్రాల ద్వారా అమోనికల్ నైట్రేట్ రూపం నుంచి నైట్రేట్ రూపంలోకి మారి మొక్క అంతటికి సుమారు 80 శాతం వరకు లభ్యమవుతుం దని తెలిపారు.అలాగే ఇది వాతావరణా నికి హానికరం కాదని వివరించారు.రైతులు ఎరువుల నియంత్రణ పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని, ఇది మానవాళి మనుగడకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.అవసరానికి మించి ఒకే విడతలో ఎరువుల వాడకము చేయకూడదని,విడతల వారీగా వాడడం వల్ల మొక్కలు సమతుల్యంగా పెరుగుతాయని తెలిపారు.రైతులందరూ సమగ్ర ఎరువుల యాజమాన్యం, పోషకాల సమతుల్యత, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి సరైన యాజమాన్యం పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు పి.వేదిత, జి. దీపక్ రెడ్డి, బి.భాస్కర్, బి.జగదీశ్వర్, జి.ఉష ,ఆత్మ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనా రాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,గిం జల నరసింహారెడ్డి,నల్లమోతు వెంకట నర్స య్య,వల్లభనేని అశోక్,రాయల నాగేశ్వర రావు,ధరావత్ వీరన్న,గుమ్మల్ల వీరబా బు ,ధనియాకుల రామారావు,దీవెల రంగయ్య,కొమ్మినేని భద్రయ్య,భూక్య మోహన్ లాల్,గట్టి కొప్పుల నారాయణరెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా సంప త్ రెడ్డి,గుగులోతు నరేష్,రైతులు తదితరులు విరివిగా పాల్గొన్నారు.







# నూతన వధూవరులను ఆశీర్వదించిన కెప్టెన్ బంజర సర్పంచ్ అచ్చమ్మ రవి దంపతులు

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి వివాహ వేడుకకు హాజరై నూతన వధూ వరులను సోమవారం ఆశీర్వదించారు.పంచాయితీ పరిధిలోని జింకలబంజర గ్రామంలో జర్పుల మదారు శారద కు మార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను వారు ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్, షేక్ ఖసిం, కాంగ్రెస్ నాయకులు వెన్ను చిన్న కృష్ణ,జరపల విజయ్,మాలోత్ రాంజీ, బి.సుమన్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.



# పలు సమస్యలు పరిష్కరించాలని సర్పంచుల వినతి

కారేపల్లి మే 4 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీలలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సర్పంచులు వినతి పత్రాలను అందజేశారు.మండల కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఈ సందర్భంగా సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ సర్పంచులు ఆధ్వర్యంలో వివిధ గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులు ఈ వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ కోమట్ల గూడెం రెవెన్యూలో గల 277 సర్వే నెంబర్లో ఇటీవల అధికారులు సర్వే చేసి 3.22 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించారననారు.ఆ స్థలంలో ఒక ఎకరం భూమిని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లకు ఇరువైపులా మట్టితో నింపేందుకు చెరువుల నుండి మట్టి తోలకాలు జరుపుకునేందుకు సంబంధిత శాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. ఇటీవల వీచిన గాలి దుమారానికి అనేకగ్రామపంచాయతీలలో చెట్లు నేలకొరిగాయని, పెద్ద ఎత్తున కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి అన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను పంచాయతీ సిబ్బందితో తొలగిస్తుంటే అటవీశాఖ అధికారులు కేసులు పెడుతున్నారని సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.






# కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతను నివారించండి

## సరిపడా సిబ్బందిని నియమించండి

## ఆర్ ఐ, కంప్యూటర్ ఆపరేటర్లు లేక అవస్థలు పడుతున్న మండల ప్రజలు

## కామేపల్లి సిపిఎం మండల కమిటీ

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త :



కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నెలకొన్న సిబ్బంది కొరతను సత్వరమే నివారించాలని కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ప్ర భుత్వాన్ని డిమాండ్ చేసింది.తక్షణమే సరిపడా సిబ్బందిని నియమించి మండ ల ప్రజలు పడుతున్న అవస్థలను తొలగించాలని సోమవారం కోరారు.ఈ మేరకు ప్రజావాణిలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ కు లిఖితపూర్వకంగా విన్నవించారు.ఆర్ ఐ,కంప్యూటర్ ఆపరేటర్,భూ భారతి ఆపరేటర్లు లేకపోవటం వలన ప్రజలు నా నా అవస్థలు పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అ న్నారు.ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సర్టిఫికెట్లు జారీ ఆగవని ఏ పని అయినా క్షణంలో అయిపోతుందని చెబుతుందని కానీ కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నెలల తరబడి సిబ్బంది సరిపడలేక ప్రజలు నానా అవ స్థలు పడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ఈ విషయాన్ని పరిశీలించి ఆర్ఐ, కంప్యూటర్ ఆపరేటర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.లేనియెడల ఆందోళన చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బి.శ్రీను,ఏర్పుల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన ఉప సర్పంచ్

కారేపల్లి మే 4 ప్రభాతవార్త

సింగరేణి మండలం పాత కమలాపురం ఇన్చార్జి సర్పంచిగా ప్రస్తుతం ఉప సర్పంచ్ గా ఉన్న బానోత్ స్వాతి కి బాధ్యతలు అప్పగిస్తూ డిపిఓ ఆదేశాలను సోమవారం జారీ చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా ఎన్నికైన తేజావత్ బాబురావు గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన క్రమంలో పంచాయితీ పాలకవర్గం పనిచేసేందుకు వీలుగా ఇన్చార్జి సర్పంచిగా స్వాతి మరొక వార్డు తేజావత్ శ్రీను ను నియమించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సర్పంచ్ బానోత్ స్వాతి మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికితన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ శివారు గ్రామాల్లో అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పాటుపడతానని తెలిపారు



# రైతులు సేంద్రియ ఎరువులు వాడి నేలతల్లినీ రక్షించండి: ఎమ్మెల్యే మట్టా..

## మార్కెట్లో గిరాకి ఉన్న పంటలు సాగు చేయాలి

## డీన్ డా. చల్లా వేణుగోపాల్ రెడ్డి...

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసో సియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్, శాస్త్రవేత్తలు డా. పి. నీలిమ ,డా. ఎ. శ్రీజన్, సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి గ్రామంలో సోమవారంరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ దినోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమానికి ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ నుండి విచ్చేసిన విద్యార్థుల వ్యవహారాల డీన్ డా. చల్లా వేణుగోపాల్ రెడ్డి పాల్గొని రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సి న అవసరం చాలా ఉందని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు



సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగుసూచనలుఅందించారు. డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతోపాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. డా. పి. నీలిమ ఆయిల్ పామ్ పంట సాగు అంతర పంటలు చీడపీడల గురించి వివరించి రైతుల సందేహాలకు తగిన పరిష్కారాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సి పల్ చైర్ పర్సన్ శ్రీమతి రెహానా కమల్ పాషా, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారి వై. శ్రీనివాస రావు, బేతుపల్లి సర్పంచ్ డి. రాజేంద్రప్రసాద్, (అమ్ములు) ఉప సర్పంచ్ చెన్నకేశవులు, వ్యవసాయ విస్తరణాధికారి వాసంతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.




# శ్రమ శక్తి అవార్డు గ్రహీతను సన్మానించిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు..

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కార్మికుల శ్రమను గుర్తించి ఇచ్చే శ్రమశక్తి అవార్డు నీ సత్తుపల్లి ఏరియాలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ లో పనిచేసే ఐ ఎన్ టి యూ సి పిట్ సెక్రటరీ జే బాలాజీకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్బికోటేశ్వరరావు బాలాజీని సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు బాలాజీ ఇవ్వండం సంతోషంగా ఉన్నదని కార్మికుల శ్రేయసుకు బాలాజీ మరింత కృషి చేసి ఉద్యోగులకు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఐ ఎన్ టి యు సిబ్రాంచ్సె క్రటరీనాగప్రకాష్,బ్రాంచ్ నాయకులు సందీప్, హరికుమార్, మాలోత్ అశోక్, ఇక్బాల్, సుదర్శన్, వి.శ్రీనివాస్, గోపి, వెంకటేష్, హమీద్, వెంకటేశ్వర్లు, మోరే సుదర్శన్, రామచందర్,షడ్రక్ బాబు, కనకయ్య, బాలు, రాజ్ కుమార్,దాసరి శ్రీనివాస్, రవికాంత్, శ్రీకాంత్, రాజేందర్, సుకురు, షణ్ముఖ చారి,కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగంవెంగళరావు జయంతి వేడుకలు..

## హాజరైన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్...

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు 105వ జయంతి వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఆధ్వర్యంలో మున్సి పల్ చైర్పర్స న్ మహమ్మద్ రెహనా కమలపాషా పలువురు కాంగ్రెస్ ప్రముఖులు హాజరై సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని జేవిఆర్ పార్క్ వద్ద ఉన్న సర్దార్ జలగం వెంగళరావు కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, మున్సి పల్ చైర్ పర్స న్ మహమ్మద్ రెహనా కమలపాషాలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముఖ్యమంత్రిగా, కేంద్ర పరిశ్రమల మంత్రిగా సర్దార్ జలగం వెంగళరావు ఆనాడు ప్రజలకు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వివరించి ఆయనసేవలను వారుకొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్



దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్పర్స న్ బొంతు సుమలత వేణు, పట్టణ పార్టీ అధ్యక్షులు గాది చెన్నారావు, పలువురు కౌన్సి లర్స్, కాంగ్రెస్ నాయకులు ఎండి కమల పాష, నాగళ్ళ ప్రసాదు, వీరి వాడ నాగభూషణం, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# మండల పార్టీ అధ్యక్షులు శివ వేణుని పరామర్శించిన ఎమ్మెల్యే....

**సత్తుపల్లి మే 4 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివ వేణు ఇటీవల అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సోమవారం పరామర్శించారు. మండల పరిధిలోని బెతుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ వేణు ఇటీవల కాలుకి ప్యాక్చర్ అయి ట్రీట్మెంట్ తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట దయానంద్, స్వగృహానికి వెళ్లి శివ వేణుని పరామర్శించి ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మున్సి పల్ చైర్ పర్స న్ మహమ్మద్ రెహనా కమల్ పాష, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు తదితరులు ఉన్నారు.

# సత్తార్ను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు...

**సత్తుపల్లి మే 4 ప్రభాతవా**

సత్తుపల్లిలో ఎన్టీఆర్ నగర్ కు చెందిన సత్తార్ సతీమణి షేక్ మైబూబి హార్ట్ అటెక్ తో సోమవారం చనిపోయారు... విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా , సత్తార్ ను కుమారులను షైక్ నజీర్ షైక్ నసీర్ ను పరామర్శించి ఓదార్చారు.. వీరితోపాటు 8, 9, వార్డ్ కౌన్సిలర్లు శరత్ చంద్ర , జగన్నాథం శీను, కాంగ్రెస్ నాయకులు నీరుడు రాజేష్, చిలగుండ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# జీతాలు చెల్లించకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వరంపల్లి జైపాల్ రెడ్డి హెచ్చరిక

**కల్లూరు, మే 04, ప్రభాతవార్త:** 9 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కల్లూరు మున్సి పల్ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సి పల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలలు వేతనం రాకపోయినా కార్మికులు విధులు నిర్వర్తించారని, ప్రజల ఆరోగ్యం శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని వాళ్లు పని చేస్తున్నారన్నారు. 9 నెలల నుండి జీతాల కోసం అభ్యర్థిస్తున్న, డిసెంబర్ నెలలోనే సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వ అధికారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడం శోచనీయమన్నారు. మార్చి నెలలో మున్సి పల్ చైర్మన్ తో చర్చలు జరిగినప్పుడు 15 రోజుల్లో జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆ హామీని నెరవేర్చుకోలేకపోవడం వలనే విధిలేని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు దిగారు అన్నారు. వారం రోజుల్లో జీతాలు వేపిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేర్చుకోవాలన్నారు. వచ్చే సోమవారం వరకు కార్మికుల జీతాలు చెల్లించిన యెడల సమ్మెను మరింత తీవ్రతరం చేసి ఉధృతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు . కార్మికులతో చర్చలు విఫలం...నూతనంగా మున్సి పల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ బాధ్యతలకు తీసుకోగా చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ సేలం కోటేశ్వరి , కొంతమంది కౌన్సి లర్ తో కలిసి కార్మిక నాయకులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలియజేశారు. డిసెంబర్ నెలలో తొలిసారి సమ్మె నోటీస్ ఇచ్చామని ఇప్పటికీ ఐదు నెలలు పూర్తికావస్తున్న చైర్మన్ తో పాటు అధికారులు మరలా సమయం కావాలని అడగడం సబబు కాదన్నారు. సమ్మెకు దిగటానికి ముందే కొంత జీతాలు చెల్లించినట్లయితే కార్మికులు ఆగే వాళ్ళని సమ్మెలో కూర్చున్న తర్వాత వెనక్కి వచ్చే పరిస్థితి లేదన్నారు. కార్మికులకు పాత అప్పులు కట్టలేక, కొత్త అప్పులు పుట్టక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని 9 నెలల వేతనం ఒకేసారి చెల్లిస్తే సమ్మిన విరమిస్తామని తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు. 9 నెలల వేతనంతో పాటు పీఎఫ్ ఈఎస్ఐ పెండింగ్ నీ చెల్లించాల్సి న అవసరం ఉందన్నారు. మూడవరోజు సమ్మెకు సిపిఎం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విటల్ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, అయిద్వా నాయకురాలు తన్నీరు కృష్ణవేణి తదితరులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సి పల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కల్లూరు మున్సి పల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, ఉపాధ్యక్షులు చింతపల్లి శ్రీను, గొల్లమందల యశోద, కే అంజలి, సహాయ కార్యదర్శులు మణిరాజ్, చిన్న, సుధాకర్, కోశాధికారి కంభంపాటి ప్రకాష్ , నాయకులు కట్ట నరసింహారావు, బాబుగౌడ్, ప్రవీణ్, రాంబాబు, లక్షి ్మ , జగతి, కే మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న ఆర్గనైజర్పై అధికారులకు పిర్యాదు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 04:** మణుగూరు మండలం లో మూడు గ్రామాల రైతుల్ని మోసం చేసిన మొక్కజొన్న ఆర్గనైజర్ పై రైతులు జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీవోతో పాటు మణుగూరు మండలం వ్యవసాయ శాఖ అధికారికి పిర్యాదు చేసినట్లు సోమవారం తెలిపారు. మణుగూరు మండలంలో అన్నారం, బెస్తగూడెం, కమలాపురం గ్రామాల్లో మొక్కజొన్న ఆర్గనైజర్ ఎకరానికి మూడు టన్నులు దిగుబడి వస్తుందని నమ్మించి మోసం చేసినట్లు, మొక్కజొన్న పంట వేయగా దిగుబడి లేక రైతులు నష్టపోయినట్లు రైతులు పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అందనిద్రాక్షగా పశువైద్యం..?

**సిబ్బంది తీరుతో రైతుల ఇక్కట్లు**

**కూసుమంచి మండలంలో ఎవరికి వారే బాస్**

**మండలవైద్యాధికారి మాటకు విలువెక్కడ...?**

**మూగరోదనలో పశుపక్ష్యాదులు.**

**.సిబ్బంది అందుబాటులో లేక నానా యాతన..**

**వైద్యం చేసి డబ్బులు వసూల్ చేస్తున్నట్లు గుసగుసలు..**

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం..**

**మండలవైద్యాధికారి వివరణ..**

*కూసుమంచి, మే 4 (ప్రభాతవార్త) :*

దేశానికి రైతు వెన్నుముక. ఆ రైతుకు వెన్నుదన్ను పశుసంపద. నేడు ఆ దన్ను విరిగి, వెన్ను విరిగినట్లుగా రైతుల పరిస్థితి దీనంగా మారుతోంది. కంటికి రెప్పలా, ఇంట్లో సభ్యుల మాదిరి కాపాడుకుంటున్న పశుసంపదకు ఆపదొస్తే ఆదుకునే వారు లేక కర్షకులు అతలాకుతలమవుతున్నారు. పశువులకు కనీసం తినేందుకు మేత కరువై, రోగమొస్తే మందులు లేక, అత్యవసరమైతే ఆస్పత్రిలో వైద్యుడు లేక ఆ మూగ జీవాలు రోదిస్తున్న తీరు చూసి రైతు కంటతడి ఆరడంలేదు. మండలవ్యాప్తంగా పశువైద్యశాలలు అలంకార ప్రాయంగా మారాయన్న విమర్శలున్నాయి. ఉన్న సిబ్బంది కూడా వారి ఇష్టారాజ్యంగా విధులకు హాజరుకావడం, ఇష్టం వచ్చినప్పుడు ఇంటికి వెళ్లడంతో మండలంలోని ఈశ్వరమాధారం, పాలేరు, జక్కేపల్లి సబ్ సెంటర్లు రైతులు ఇబ్బంది పడుతూ కూసుమంచి కేంద్రానికి రావాల్సి వస్తుండడం బాధాకరం.

సిబ్బందిపై అనేక ఆరోపణలు..?

మూగ జీవాలకు చికిత్స చేయడానికి ఉన్న ఆస్పత్రులే తక్కువ. ఆ కొద్దిపాటి ఆస్పత్రుల్లోనూ సిబ్బంది కొరత. మండలకేంద్రాల్లోని పశువైద్యశాల, గ్రామాల్లోని గ్రామీణ పశువైద్యశాలలకు (సబ్‌సెంటర్లకు) ఉన్న సిబ్బంది కూడా తమతమ వ్యక్తిగత విషయాలపై వెళ్లడంతో పశువులు అనారోగ్యం పాలైతే రైతులు అరిగోసపడుతున్నారు. ఇంకా కొన్నిసందర్భాలలో ప్రభుత్వ సిబ్బంది గ్రామాలలో పశువులకు వైద్యం చేసి డబ్బులు వసూల్ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి..

కూసుమంచి మండల కేంద్రంలో..

కూసుమంచి మండలకేంద్రంలో పశువైద్యశాల ఉంది. ఇక్కడ డాక్టర్, ఒక అసిస్టెంట్, అటెండర్ ఉండాలి. అసిస్టెంట్ ఇటీవల కాలంలో మరణించగా డాక్టర్, అటెండర్ మాత్రమే విధులలో ఉంటున్నారు. మండలంలోని గ్రామాల్లో మూగ జీవాలు నడవలేని పరిస్థితి ఉన్నా, చూడి పశువులు ఈనడం కష్టమైనా సబ్ సెంటర్లలో సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో చికిత్స చేయడానికి మండల వైద్యాధికారి వెళ్లాల్సి రావడం, అ సమయంలో మండలకేంద్రానికి వైద్యం కోసం వచ్చేవారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

సబ్ సెంటర్ల సిబ్బందే సమస్యా..?

సబ్ సెంటర్లలో సిబ్బంది కూడా కొరతే ఉన్నా టీకాల సమయంలో, అత్యవసరం అయి సెలవుపెడితే మిగతావారు ఇన్ చార్జ్ గా వెళ్లి రైతులకు ఇబ్బంది లేకుండా చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటిదేమీ లేకుండా తమ ఇష్టారాజ్యంగా సెలవు పెట్టి సబ్ సెంటర్లు తాళాలతో దర్శనమివ్వడంతో రైతులు నానా ఇబ్బంది పడుతున్నారు. ఉన్న సబ్ సెంటర్లు పాలేరు, ఈశ్వరమాధారం, జక్కేపల్లి, గట్టుసింగారంలలో ఎవరు సెలవులో ఉన్నా, వారి స్థానంలో మిగతా సెంటర్ల సిబ్బంది కనీసం ఒక పూట ఇన్ చార్జ్ గా వెళ్లాల్సి ఉంది...కానీ ఇక్కడ పనిచేసే సిబ్బంది మాత్రం సెలవు పెడితే.

కార్యాలయం మూత పడినట్లే..

ఎన్నిసార్లు చెప్పినా వినడంలేదు.

.వైద్యాధికారి నీలకాంత్ వివరఇదే విషయంపై మండలవైద్యాధికారి నీలకాంత్ ను వివరణ కోరగా సిబ్బంది కొరత ఉన్నమాట వాస్తవం. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఉన్నసిబ్బందిలో ఎవరైనా సెలవు పెడితే..మిగతా సిబ్బందికి సెలవు పెట్టిన కేంద్రానికి బాద్యత తీసుకోమని చెబుతూనే ఉన్నాను. కానీ వారు పట్టించుకోవడంలేదు. రైతులకు ఇబ్బంది కలిగేలా ఎవరు ప్రవర్తించినా తాను వాస్తవ పరిస్థితి ఉన్నతాధికారులకు విన్నవించడమేనని సమాధానం చెప్పారు.



## కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటను వెంటనే ఎగుమతి చేయాలి

*నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:*

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కాటా వేసి కొనుగోలు చేసిన మొక్కజొన్న బస్తాలను వెంటనే లారీల ద్వారా ఎగుమతి చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మూటాపురం గ్రామం లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. కొనుగోలు కేంద్రం లోని మొక్కజొన్నలను వారు పరిశీలించారు. కాటా వేయకుండా ఉన్న మొక్కజొన్నలని వెంటనే కాటాలు వేసి ఎగుమతి చేయాలని వారు చెప్పారు.మూటాపురం గ్రామం లోని కొనుగోలు కేంద్రంలోని 40 వేల బస్తాలు కాటా వేసి ఉన్నాయని, రాత్రి కురిసిన అకాల వర్షానికి పట్టాలు కప్పలేక రైతులు ఇబ్బందులు పడ్డారని వారు చెప్పారు. గత 15 రోజులుగా కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలని వెంటనే ఎగుమతి చేయాలని వారు డిమాండ్ చేశారు. 30 వేల బస్తాలు మొక్కజొన్నలు కాటాలు వేయకుండా ఉన్నాయని, వాటిని కూడా వెంటనే కాటాలు వేయాలని వారు చెప్పారు. మొక్కజొన్న బస్తాలను ట్రాక్టర్ల ద్వారా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కు తరలిస్తే రైతులకు అయ్యే ఖర్చులను చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు బెల్లం పుల్లయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఇంటూరి అశోక కుమార్, మూటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరు రామారావు, రైతులు గుగులోతు వీరు, చావా ప్రవీణ్, భాగం మురళి, తాళ్లూరి శ్రీనివాసరావు, జోగుపర్తి వెంకయ్య, గడిపూడు వెంకటేశ్వర్లు, గుడవర్తి శ్రీనివాసరావు బోయినపల్లి వీరయ్య, వై. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీరు మార్చుకోని వైద్య అధికారులు....

**ల్యాబ్ టెస్టులకోసం దవాఖాన చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న రోగులు...**

**అందుబాటులోకి రాని వైద్య సిబ్బంది.**

*తిరుమలాయపాలెం, మే 04(ప్రభాత వార్త)*

ఎవరు ఎలా పోతే మనకేం కాలం గడుస్తూనే ఉంది. ఖాతాలో నెలసరి కాసులు పడుతూనే ఉన్నాయి. ఇలా దయనీయంగానే సుబ్లేడు దవాఖాన పరిస్థితి. మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందిలో మాత్రం పార్పు కనిపించడం లేదు! దవాఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిపై ఇప్పటికే అనేక సార్లు ఆరోపణలు వచ్చినప్పటికీ పై అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల విధులు నిర్వహించడంలో యధావిధిగా నిరక్ష  ్యంల్లి వహిస్తున్నారు వైద్య సిబ్బంది. బచ్చోడు గ్రామానికి చెందిన తాటికొండ అనంత చారి మరియు తన భార్య పూలమ్మ ఇద్దరూ గత కొన్ని రోజుల క్రితం వారి ఆరోగ్య సమస్యల దృష్ట్యా, రోగ నర్ధారణ టెస్టుల కోసం సుబ్లేడు ప్రాథమిక దావఖాన వెళ్లి నిర్ధారణ టెస్టుల కోసం కావలసిన శాంపిల్స్ ఇచ్చారని తెలిపారు. కానీ వాటిలో వచ్చిన రోగ నిర్ధారణ కోసం గత కొన్ని రోజులుగా తిరుగుతున్నప్పటికీ ల్యాబ్ లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ (నిర్ధారణ చేసే అధికారి) అందుబాటులోకి రావడం లేదని వారు పేర్కొన్నారు. ఇలా కొన్ని రోజుల నుండి దవఖాన చుట్టూ ప్రదక్షణం చేస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క సిబ్బంది కూడా అందుబాటులో ఉండటం లేదని, కనీసం ఆ టెస్టులు ఎప్పుడు అందిస్తారో కూడా పూర్తి సమాచారాన్ని ఇవ్వడానికి ఒక్క అధికారి కూడా దవఖానలో అందుబాటులో లేరని వారు తెలిపారు. దయచేసి అధికారులు పర్యవేక్షి  ంచి నిరక్ష  ్యంల్లి వహిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకొని, ఇలా వైద్యం కోసం వెళ్లిన రోగులను ఇబ్బంది పెట్టకుండా, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా విధులు నిర్వహిస్తూ, రోగాలను నివారించాలని వారు కోరారు.







## కొనుగోలు కేంద్రం వద్ద రైతుల నిరసన

*నేలకొండపల్లి, మే 4 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామం లోని మొక్కజోన్న కొనుగోలు కేంద్రం వద్ద సోమవారం రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కొనుగోలుకేంద్రం వద్ద 25 రోజులు క్రితం కాంటా వేసిన బస్తాలను కూడ ఎగుమతులు చేయలేదని



రైతులు ఆరోపించారు. అధికారుల నిరక్ష  ్యంల్లి వలన మొక్కజొన్న తడిసిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు వేగవంతంగా పూర్తి చేయాలని, సీరియల్ ప్రకారం కాంటాలు వేయాలని, వేసిన బస్తాలను ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించే అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా లారీ డ్రైవర్లు రైతుల వద్ద నుంచి బలవంతపు వసూళ్ల పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కొనుగోలు కేంద్రం వద్ద తడిసిన మొక్కజొన్న ను మండల వ్యవసాయాధికారి యం.రాధ పరిశీలించారు. కాంటాలు వేసిన బస్తాలను ఎగుమతులు చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మూటాపురం గ్రామ సర్పంచ్ ఏలూరి రామారావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో రోడ్డెక్కిన రైతులు...

**ప్రభుత్వ నిరక్ష్యమ్లే కారణమంటూ ఆందోళనలు..**

*తిరుమలాయపాలెం, మే 04(ప్రభాత వార్త)*

రైతే రాజు అనే మాట సామెతలుగా చెప్పుకోవడానికి పనికొచ్చే ముచ్చట. నిజ జీవితంలో రైతుల బతుకుకు బిచ్చగాడికన్న దారుణంగా మారుతున్నాయి. ఈ మధ్యకాలంలో!!!రైతులు పంటలు పండించేటప్పుడు పడే శ్రమ కంటే దానిని అమ్మేటప్పుడు పడే శ్రమే ఎక్కువౌతుంది. ప్రభుత్వ నిరక్ష్యాన్లికి తోడు ఆదివారం కురిసిన అకాల వర్షం కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఇందుకు కారణమని రైతులు మండిపడుతున్నారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సోమవారం మండల వ్యాప్తంగా రైతులు రోడ్డుపై ఆందోళనలు నిర్వహించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకుల మద్దతుతో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై వారి, మొక్కజొన్న రైతులు ఆందోళనకు దిగారు. గంటన్నరసేపు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రవాణా స్తంభించి భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయాన్ని తెలుసుకున్న మండల పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతు నాయకులతో మాట్లాడి శాంతింప చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ చరవాణిలో రైతులతో మాట్లాడారు. తడిచిన, ఇతర ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ. చామకూరి రాజకుమార్. జక్కుల వీరన్న, గుంటి పుల్లయ్య, చిర్ర కృష్ణయ్య, వార్డు సభ్యులు రెడ్డిమల్ల నరేందర్, పులిగుజ్జు ఉపేంద్రమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

## రైతులకు నష్టం లేకుండా కొనుగోళ్లు పూర్తి చేయాలి :ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కలెక్టర్లు కృషి చేయాలి: పొంగులేటి

## ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు



**కొత్తగూడెం, మే 4 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియపై హైదరాబాద్ నుండి పలువురు మంత్రులు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్, పశుసంవర్ధక శాఖ,పాడి పరిశ్రమాభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల మంత్రి వాకాటి శ్రీహరి, ఐటీ,పరిశ్రమలు !! వాణిజ్యంశాఖల మంత్రి శ్రీధర్ బాబు, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ, వృద్ధుల సంక్షేమ, మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ... అకాల వర్షాల ప్రభావంతో ధాన్యం తడిచే పరిస్థితులు ఏర్పడుతున్నందున రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని సూచించారు. వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వర్ష సూచనలు ఉన్నప్పుడల్లా వెంటనే రైతులకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయి వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులను ముందుగానే హెచ్చరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా టార్పాలిన్లు, గిడ్డంగి సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వర్షం వచ్చే సూచనలు ఉన్నప్పుడు ధాన్యాన్ని సురక్షిత ప్రదేశా లకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని, చిట్టచివరి రైతు వరకూ న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. రాబోయే నాలుగు నుంచి ఐదు రోజుల పాటు అకాల వర్షా లు పడే అవకాశాలు ఉన్నందున అన్ని జిల్లాల్లో ముందస్తు చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని, ధాన్యం, మొక్కజొన్న సహా ప్రతి రైతు ఉత్పత్తిని కొనుగోలు చేసి చిట్టచివరి రైతుకు కూడా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ మే నెల ధాన్యం కొనుగోలుకు అత్యంత కీలకమని, అధికారులందరూ సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం గా పూర్తి చేయాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లాల కలెక్టర్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత బాధ్యతతో, సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్‌లో గత రెండు సీజన్లతో పోలిస్తే అధికంగా ధాన్యం ఉత్పత్తి నమోదైనందున, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సి న అవసరం ఉందన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రతి అంశాన్ని నిరంతరం సమీక్షిస్తూ పరిస్థితిని అదుపులో ఉంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే గుర్తించి పరిష్కరించేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత ఇంచార్జి మంత్రులకు తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా కొనసాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ధాన్యం రవాణాలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా ముందస్తుగా చెయ్యాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అధికారులు సమన్వయంతో పనిచేయాలని, టార్పాలిన్ల కొరత లేకుండా చూసుకోవాలని, రైస్ మిల్లర్లతో సమన్వయం పెంచాలని అన్నారు. అవసరమైన గోదాములు లేదా మార్కెట్ యార్డ్ షెడ్యూల్లో ధాన్యం భద్రపరచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వరి, మొక్కజొన్న కొనుగోళ్లు పూర్తి స్థాయిలో నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 92 కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం చేరుకున్నదని, వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తైన 24 గంటల్లోపే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన రైతులకు వారం రోజుల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు విద్యాచందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చూడాలి

## అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడం

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశాలు



**కొత్తగూడెం, మే 4 ప్రభాతవార్త**

ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో పాటు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో, అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు.

### ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు

జూలూరుపాడు మండలం సూరారం గ్రామానికి చెందిన భూలక్ష్మి ్మ తన రేకుల ఇల్లు శిథిలావస్థలో ఉందని, పలుమార్లు ఇందిరమ్మ గృహం కోసం దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు కాలేదని వినతి సమర్పించారు. దీనిపై రెండో విడతలో గృహం మంజూరు అంశాన్ని పరిశీలించాలని గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని దుర్గనుబస్తీకి చెందిన నోముల వీరకుమారి తన భర్త గుండెపోటుతో మరణించడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని, జీవనోపాధి కల్పించాలని అభ్యర్థించారు. ఆమె వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన భూక్య చంద్రనాయక్ తనకు ఉన్న 18.12 ఎకరాల భూమిలో కొంతభాగాన్ని కుమారులకు బదిలీ చేయడానికి దరఖాస్తు చేసినప్పటికీ కేఫామ్ జారీ కాలేదని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఓఎస్‌డీకి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం సూదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన వేమూరు వీరస్వామి తన ఇంటిని తన సోదరుడు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని డీపీఓకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లికి చెందిన గోరియా తన 3 ఎకరాలు 20 కుంటల భూమికి పట్టా కోసం పలుమార్లు దరఖాస్తు చేసినప్పటికీ మంజూరు కాలేదని వినతి సమర్పించారు. ఈ అంశంపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని టేకులపల్లి తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పదో తరగతి ఫలితాల్లో త్రివేణి ప్రభంజనం

## జిల్లా టాపర్లను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైమ్, మే 4 ప్రభాతవార్త**

ఇటీవల విడుదలైన తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అద్భుత ప్రతిభ కనబరిచిన త్రివేణి పాఠశాల విద్యార్థులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని బి. అక్షయ శివాని 592 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా, పి. అక్షయ్ మరియు కె. వర్షిత 586 మార్కులతో జిల్లా ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యాన్ని ఎస్పీ గారు సాదరంగా ఆహ్వానించి అభినదించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణతో చదివి జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి కొత్తగూడెం కీర్తిని చాటిన విద్యార్థులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివేణి విద్యాసంస్థల విద్యా ప్రమాణాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

### నిర్వాహకుడు కొమ్ము ప్రసాద్ కు అభినందన

**కూసుమంచి, మే 4 (ప్రభాతవార్త) :**

ప్రజాప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయని మండల కాంగ్రెస్ నాయకుడు కొమ్ము ప్రసాద్ అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలో త్వరలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం మంత్రి చేతుల



మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి చేతులు మీదుగా ప్రజా ఆశీర్వాద సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, 500కే గ్యాస్, రైతులకు బోనస్ వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసును గెలుచుకుందని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రజల ఆశీర్వాద సభను ఈ నెల 31న ఆదివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వాహకుడు కొమ్ము ప్రసాద్ ను మంత్రి ప్రత్యేకంగా అభినందించి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని హితవు పలికారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు వేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

**కూసుమంచి, మే 4(ప్రభాతవార్త ) :**

భూసార పరీక్షలకు అనుగుణంగా, భూమి స్వరూపాన్ని తెలుసుకుని అందుకు తగిన విధమైన పంటలే రైతులు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులకు సూచించారు. కూసుమంచి మండలంలోని ఎనిమిది క్లస్టర్లలోని 8 రైతు వేదికలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం సోమవారం ప్రారంభించడం జరిగింది. కూసుమంచి రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల పరిరక్షణ, మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్ష ప్రాముఖ్యత , సమతుల ఎరువుల యాజమాన్యం, పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే అనర్థాలు, విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు, బిటి 3 పత్తి విత్తనాల వల్ల కలిగే అనర్థాలు , పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయశాఖ సూచనలు పాటించాలని , ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టెక్నికల్ ఏవో అరుణ వేసవి లోతు దుక్కుల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మట్టి పరీక్ష కొరకు నమూనాల సేకరణ విధానాన్ని చూపించారు. నేలను పరిరక్షి ంచుకుంటామని, సాయి రైతులకు అవగాహన కల్పిస్తామని రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి రామారావు ,ఉప సర్పంచ్ వెంకట రమణ, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ, సాయిరాం, సౌమ్య , నవీన్ , రవి కుమార్ , ప్రియా ంక,రవీందర్ మరియు ఆయా గ్రామాల సర్పంచులు ,రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా నామ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు

**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):**

అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మధుకాన్ షుగర్స్ సంస్థ నందు ఉద్యోగులు,




కార్మికులు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంస్థ ఎం.డి. నామ కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని తలసీమియా బాధితులకు సేవలు అందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని సంస్థ ఉద్యోగులు, కార్మికులు తెలిపారు. అదే విధంగా ఖమ్మం నగరం లోని అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుకాన్ షుగర్స్ సంస్థ ఏ.వి.పీ. వై. కోటయ్య, సీనియర్ జనరల్ మేనేజర్ చౌదరి, కేన్ డీ.జీ.ఎం అప్పారావు, ఏ.జి.ఎం హెచ్.ఆర్ నరేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

### రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు వెల్లడి

**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు వెల్లడించారు. సోమవారం రాయగూడెం గ్రామం



నందు ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోయిన వేణు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోరాయగూడెం గ్రామం లోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ అధైర్యపడొద్దు..

### ప్రభుత్వం ప్రతిగింజ కొనుగోలు చేస్తుంది

### కూసుమంచి వైస్ సర్పంచ్ వెంకటరమ

**కూసుమంచి, మే 4 (ప్రభాతవార్త) :**

అకాల వర్షం కురవడంతో కళ్లాల్లో ధాన్యం, మొక్కజొన్నలు తడిసిన రైతులు ఎవ్వరూ అధైర్యపడొద్దని కూసుమంచి వైస్ సర్పంచ్ చెన్ను వెంకటరమణ రైతులకు ధైర్యం చెప్పారు. ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో తడిసిన ధాన్యంను కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులతో కలిసి సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రకటించారన్నారు. రైతును రాజును చేయాలని ప్రభుత్వం అనేక విధాలుగా సాయం చేస్తుందని, ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంతోటి వెంకటేశ్వర్లు, కన్నయ్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.





## తడిసిన మొక్కజొన్న, ధాన్యం పంటలను వెంటనే కొనుగోలు చేయాలి

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా కిరణ్

**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త)**

:జిల్లాలో కురిసిన అకాల వర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న, ధాన్యం పంటలను ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి మండలం లోని మొక్కజొన్న, ధాన్యం



కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు. తడిసిన మొక్కజొన్న ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ అకాల వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచిందన్నారు. ధాన్యం, మొక్కజొన్న ఉత్పత్తులను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొనుగోలు చేసిన బస్తాలను వెంటనే ఎగుమతులు చేయాలని కోరారు. కాంటాలు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే పంటలు తడిసినట్లు ఆరోపించారు. రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన లు తీవ్రతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య అధికారులను నియమించండి.!

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్.

**తిరుమలాయపాలెం, మే 04 (ప్రభాత వార్త)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుబ్లేడు మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వైద్యులను నియమించాలని వారు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యానికి గదులు ఉన్నప్పటికీ వైద్యులు లేక ఖాళీ కుర్చీలతో వైద్యశాల బోసిపోయిందని అన్నారు. అన్ని వసతులు ఉన్నప్పటికీ వైద్యులను నియమించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్య సేవలు నిలిచిపోవడంతో చుట్టుపక్కల సుమారు 20 గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్యం కొరకు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం ఉన్న ఆయుర్వేద వైద్యులు బదిలీ అయినప్పటి నుంచి ఆ పోస్టును అధికారులు భర్తీ చేయకపోవడం గమనార్హం మన్నారు. ఈ నేపథ్యంలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో తహసిల్దార్ , ఎంపీడీవో, ఉన్నతాధికారుల సమక్షంలో ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించి ఆయుర్వేద వైద్యుని నియమించి ప్రజలకు అందుబాటులో వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

